


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com




visit us @ http://epaper.suryaa.com
శనివారం | 23 డిసెంబర్ 2023 | విజయవాడ
సంపుటి 17 | సంచిక 62
| పేజీలు 8+8 | వెల: రూ. 6.50
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

ఆనుగ్రహం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం - హేమంత ఋతువు, మార్గశిర మాసం శుక్ల దశమి ఉ.9.37, అశ్వని రా 11.02, వర్జ్యం. రా.7.14 నుంచి 9.46 వరకు
రాహుకాలం ఉ.10.30 నుంచి 12.00 వరకు, దుర్ముహూర్తం ఉ.8.37 నుంచి 9.21 వరకు తిరిగి మ.12.18 నుంచి 1.02 వరకు



2 లో

## ఓటర్ల జాబితా స్వచ్ఛతతోనే
# అధిక పోలింగ్

ఎన్నికల్లో ఓటర్ల పూర్తిస్థాయి భాగస్వామ్యం ప్రజాస్వామ్య వ్యవస్థ పరిరక్షణకు మూలమని, ఓటర్ల జాబితా 100 శాతం స్వచ్ఛత ఎంత ముఖ్యమో ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవడం కూడా అంతే ముఖ్యమని కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీఐ) ప్రతినిధుల బృందం సారథి సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ ధర్మేంద్ర శర్మ అన్నారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ (ఎస్ఎస్ఆర్)-2024, సాధారణ ఎన్నికల సన్నద్ధత కార్యకలాపాలపై శుక్రవారం నోవాటెల్లో సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశానికి కేంద్ర ఎన్నికల సంఘం నుంచి సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్లు ధర్మేంద్ర శర్మ, నితీష్ వ్యాస్; స్వీప్ డైరెక్టర్ సంతోష్ అజ్మేరా, అండర్ సెక్రటరీ సంజయ్ కుమార్తో పాటు ఏపీ చీఫ్ ఎలక్టోరల్ అధికారి ముఖేష్ కుమార్ మీనా, అడిషనల్ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ ఎంఎన్ హరేంధిర, జాయింట్ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ ఎ.వెంకటేశ్వరరావు, స్టేట్ పోలీస్ నోడల్ అధికారి వినీత్ బ్రిజ్లాల్ తదితరులు హాజరయ్యారు.

- పోలింగ్ శాతం తక్కువగా ఉన్న ప్రాంతాలపై ప్రత్యేకంగా దృష్టి సారించాలి
- పటిష్ట జిల్లా ఎన్నికల నిర్వహణ ప్రణాళిక (డీఈఎంపీ)ల అమలుతో సజావుగా ఎన్నికల నిర్వహణ
- ఎన్నికల నిర్వహణలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా ముందస్తు జాగ్రత్త చర్యలపై దృష్టి సారించాలి
- సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్లు ధర్మేంద్ర శర్మ, నితీష్ వ్యాస్‌ల నేతృత్వంలోని ఈసీఐ బృందం

## ముందస్తు చర్యలపై
# దృష్టిపెట్టాలి


2 లో

- 56,741 ఆక్సిజన్ బెడ్లు కూడా సిద్ధం
- శాంపిళ్లను విజయవాడ జీనోమ్ ల్యాబ్‌లో పరిశీలిస్తున్నాం
- కోవిడ్ అప్రమత్త చర్యలపై సమీక్ష
- తూర్పు గోదావరి జిల్లా రాజమండ్రిలో తొలి కోవిడ్ కేసు నమోదు
- ఏలూరులో కరోనా మరో కేసు నమోదు
- సీఎం జగన్ మోహన్ రెడ్డి కీలక ఆదేశాలు

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు


5 లో

- ఈరోజు ఆద్యంతం ఒడిదుడుకుల మధ్య కొనసాగిన మార్కెట్లు
- 242 పాయింట్లు లాభపడ్డ సెన్సెక్స్
- 94 పాయింట్లు పెరిగిన నిఫ్టీ

## దొంగల లక్ష్యం భారతీయ అమెరికన్లే


6 లో

- వ్యవస్థీకృత దొంగతనాలు పెరిగినట్టు పోలీసుల వెల్లడి
- వరుస చోరీలతో కలవరపడుతున్న భారతీయులు
- చోరీలు ఎక్కువగా పగటిపూటే చోటుచేసుకుంటున్న వైనం

## గణతంత్ర వేడుకలకు
## ముఖ్య అతిథిగా ఫ్రాన్స్ అధ్యక్షుడు!

- అమెరికా అధ్యక్షుడు జో బైడెన్‌కు ఆహ్వానం
- హాజరు కాలేనంటూ సమాచారం అందించిన బైడెన్


6 లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## భారత్‌ను చైనాతో
# పోల్చొద్దు..!

- మోడీ కీలక వ్యాఖ్యలు
- ఇతర ప్రజాస్వామ్య దేశాలతో పోల్చాలి
- చైనా ప్రజాస్వామ్య దేశం కాదని గుర్తించాలి
- జరుగుతున్న ఆందోళనలు అసమంజసం


6 లో

ఆర్థిక వృద్ధి విషయంలో భారత్ ను పదేపదే చైనాతో పోల్చడాన్ని ప్రధాన మంత్రి నరేంద్రమోదీ) వ్యతిరేకించారు. ఓ ఆంగ్ల పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈ విషయాన్ని ప్రస్తావించారు.

## ఎట్ హోం కార్యక్రమానికి
## హాజరైన సీఎం రేవంత్ రెడ్డి


6 లో

- బొల్లారం రాష్ట్రపతి భవన్‌లో ఎట్ హోమ్‌లో పాల్గొన్న గవర్నర్ తమిళిసై, సీఎం రేవంత్
- ఎట్ హెూమ్ కార్యక్రమానికి హాజరైన ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, పలువురు మంత్రులు
- బీఆర్ఎస్ కీలక నాయకులు కేటీఆర్, హరీశ్ రావు హాజరు
- చిన్నారితో ఆడుకున్న రాష్ట్రపతి, గవర్నర్, సీఎం

## చంద్రబాబు నివాసంలో
# చండీయాగం


7 లో

- చండీయాగం, సుదర్శన హోమంలో పాల్గొన్న చంద్రబాబు, భువనేశ్వరి
- హాజరైన టీడీపీ నేతలు
- ఫోటోలను సోషల్ మీడియాలో పంచుకున్న టీడీపీ

## అంతా ఇంతే!



ఇవి కూడా కోడి
కత్తుల్లాంటివేనా సార్

# యువగళంతో నవశకం

- సహకరించిన అందరికీ కృతజ్ఞతలు
- యువగళం పేరిట నారా లోకేశ్ పాదయాత్ర
- 226 రోజుల పాటు సాగిన యువగళం
- కుప్పంలో మొదలై విశాఖలో ముగిసిన వైనం
- పోలిపల్లి వద్ద విజయోత్సవ సభ
- టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్


2 లో

యువగళం పాదయాత్రను నవశకం వైపు నడిపించిన అందరికీ టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ కృాఎతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఓ లేఖ విడుదల చేశారు. వైసీపీ దుర్మార్గ పాలనపై ప్రజలను చైతన్యపరిచే లక్ష్యంతో కుప్పంలో జనవరి 27న ప్రారంభించి డిసెంబరు 18న విశాఖలో ముగిసే నాటికి మొత్తం 226 రోజుల పాటు ప్రజలందరూ తన వెంట ఉండి నడిపించారన్నారు. పాదయాత్రలో తాను చూసిన కష్టాలు, ప్రజల సమస్యలను ముందుంచడంలో ప్రముఖపాత్ర వహించిన మీడియాకు ధన్యవాదాలు తెలిపారు. తనను కంటికి రెప్పలా కనిపెట్టుకుని పాదయాత్రలో సంయమనంతో విధులు నిర్వర్తించిన యువగళం బృాఎందం, వాలంటీర్లకి అభినందనలు చెప్పారు.

## చంద్రబాబు ముందస్తు బెయిల్
## పిటిషన్‌పై విచారణ వాయిదా

- లిఖితపూర్వక వాదనలను కోర్టులో సమర్పించిన చంద్రబాబు న్యాయవాదులు
- ఇన్నర్ రింగ్ రోడ్డు కేసులో ఏ1గా చంద్రబాబు
- ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేసిన టీడీపీ అధినేత
- విచారణ చేపట్టిన ఏపీ హైకోర్టు


2 లో

ఇన్నర్ రింగ్ రోడ్ అలైన్‌మెంట్ కేసులో టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు ముందస్తు బెయిల్ పిటిషన్‌పై హైకోర్టులో విచారణ జరిగింది. ఇరుపక్షాల వాదనలు పూర్తి కావడంతో లిఖితపూర్వక వాదనలు ఇవ్వాలని ఏపీ హైకోర్టు సూచించింది. చంద్రబాబు తరపున న్యాయవాదులు శుక్రవారం ఉదయం లిఖితపూర్వక వాదనలను కోర్టులో దాఖలు చేశారు.

జాతీయ రైతు దినోత్సవం డిసెంబర్ 23 న దేశవ్యాప్తంగా ప్రతి ఏటా నిర్వహిస్తారు. భారతదేశ ఐదవ ప్రధానమంత్రి, 'భారత దేశపు రైతుల విజేత' గా గుర్తింపు పొందిన చౌదరి చరణ్ సింగ్ పుట్టినరోజు సందర్భంగా ఈ జాతీయ రైతు దినోత్సవంగా జరుపు కుంటారు. చౌదరి చరణ్ సింగ్ చేసిన అనేక ఉద్యమాల వల్ల జమీందారీ చట్టం రద్దై, కౌలుదారీ చట్టం అమలులోకి వచ్చింది. రైతులకు బ్యాంక్ ఋణాలు అందించే విధానము ప్రవేశ పెట్టబడింది. రైతుల గురించి, వ్యవసాయరంగం గురించి అంతగా ఆలోచించి, వారి సమస్యల పరిష్కారానికి కృషిచేసిన చరణ్ సింగ్ సేవలకు గుర్తుగా ప్రభుత్వము చరణ్ సింగ్ జన్మదినోత్సవాన్ని జాతీయ రైతు దినోత్సవంగా ప్రకటించింది. చరణ్ సింగ్ మూడవ వర్ధంతి (1990, మే 29) సందర్భంగా భారత ప్రభుత్వం చరణ్ సింగ్ చిత్రంతో తపాలా బిళ్లను విడుదల చేసింది.

దేశాన్ని అనుక్షణం అప్రమత్తతతో కంటికి రెప్పలా కాపాడే సైనికులకు ఎంత ప్రాముఖ్యత ఉందో పట్టెడన్నం పెట్టే అన్నదాతలకు కూడా అంతే ప్రాముఖ్యత ఉంది. ఈ ప్రాధాన్యతను గుర్తించే దివంగత మలి ప్రధాని జై జవాన్... జై కిసాన్ అని నినదించారు. రైతును దేశానికి వెన్నుముకగా రైతులను అభివర్ణిస్తారు.

రైతు అహర్నిశలు శ్రమిస్తే గాని మనకు తినడానికి తిండి దొరకదు. అయితే ఆరుగాలం కష్టపడినా, శ్రమకు ఫలితం లభిస్తుందనే నమ్మకం ఏ నాడూ ఉండదు.

## వ్యవసాయం ఉద్యమంలా ముందుకు సాగాలి

లేదు. రైతులు అటు ప్రకృతి మీద ఆధారపడి జీవనం సాగించడం సర్వత్రా కనిపించేదే. అతివృష్టి, అనావృష్టి అన్నదాతల జీవితాలకు భరోసా లేని పరిస్థితి తెస్తున్నాయి.

ఒత్తిళ్లు, నష్టాలు, వ్యవసాయ పనుల చాకిరీకి తట్టుకోలేక చాలామంది రైతులు వ్యవసాయానికి స్వస్తి పలుకు తున్నారు. వేసిన పంటలకు సరిగా దిగుబడి రాక అప్పుల బాధలు భరించలేక, సరైన సమయంలో రుణమాఫీ కాక, దిక్కుతోచని స్థితిలో రైతులు బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. కౌలు రైతులకైతే స్వంత భూమి కాక, వ్యవసాయ రుణాలు రాక, ప్రభుత్వ సహాయంకు నోచుకోక, యాజమాని కాకపోవడం వల్ల ప్రైవేటు రుణ సాయం దొరకక ఇబ్బందులకు గురవుతున్నారు.

ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొంటూ పంటలు పండిస్తే దళారులు రైతుల శ్రమను చౌకగా కొని ఎక్కువ రేట్లకు కొనుగోలు దార్లకు అమ్మి సొమ్ము చేసుకుంటున్నారు. రైతులు కూలీగా, దళారులు సంపన్నులుగా అవుతున్నారు. పంటల విషయంలో రైతులకు సలహాలు సూచనలు ఇవ్వాల్సిన వ్యవసాయ శాఖలో సిబ్బంది కొరత రైతులకు అవగాహన లేమికి కారణం అవుతోంది.

కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాలు గత కాలంలో లాగా కాకుండా ప్రస్తుతం రైతులకు చేదోడు వాదోడుగా ఉంటున్నాయి. రైతులకు ఆర్థిక సాయం అందిస్తూ, నేరుగా బ్యాంకు ఖాతాల్లోకి డబ్బులు బట్వాడా చేస్తున్నాయి. అయితే నకిలీ విత్తనాలు రాకుండా, గిట్టుబాటు ధర ఇవ్వాల్సిన బాధ్యత పూర్తిగా ప్రభుత్వాలదే. సంప్రదాయ పంటలతో పాటు వాణిజ్య పంటలపై రైతులకు అవగాహన కల్పించాలి. రైతులు దళారీల బారిన పడకుండా చూడాలి. రైతును వివిధ రకాలుగా మోసం చేసే వారిపై కఠిన చర్యలు గైకొనాలి. ప్రభుత్వ చేయూత, ఆర్థిక సాయం, సబ్సిడీలు, రుణ మాఫీలు, మార్కెట్ సౌకర్యాలు అందుబాటులో ఉండి, గతంలో సాగునీటికి పడిన ఇబ్బందుల పరిస్థితి కొంత మెరుగుపడి, సేద్యానికి అవసరమయ్యే సాగు నీరు అధిక శాతం సరఫరా అవుతున్న వేళ...వ్యవసాయం ఉద్యమం రీతిలో ముందుకు సాగాల్సిన అవసరం అనివార్యంగా ఉంది.

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com
SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.




# మళ్లీ పేరు మార్చుకోనున్న టీఆర్ఎస్?

- పేరుమార్పు వల్లే ఎన్నికలలో ఓటమని శంక
- పార్టీ పేరులో తెలంగాణ తీసివేయడం పెద్ద మైనస్
- అంచనా వేసుకున్న సీట్లలో సగం కంటే ఒక్క సీటు మాత్రమే అదనం
- 15 సీట్లు గ్రేటర్ పరిస్థితిలో రాకుంటే పరిస్థితి మరింత దారుణం
- కర్ణుడి చావుకు సవాలక్ష కారణాలు అన్న తరహాలో బీఆర్ఎస్ ఓటమి

విద్య వెంకట్
93916 18181

బీఆర్ఎస్ కాస్తా టీఆర్ఎస్ కానుందా? ఆ మాటకు వస్తే.. తనకు మించిన మేధావి.. వ్యూహకర్త మరొకరు ఉండరన్న బలమైన నమ్మకం గులాబీ బాస్ లో ఎక్కువని చెబుతారు. గెలుపు మీద ధీమా ఉన్న వేళ.. తాము చేస్తున్న తప్పుల్ని గుర్తించేందుకు పెద్ద ఇష్టపడరు. అందుకు గులాబీ బాస్ కేసీఆర్ సైతం మినహాయింపుకాదు. ఆ మాటకు వస్తే.. తనకు మించిన మేధావి.. వ్యూహకర్త మరొకరు ఉండరన్న బలమైన నమ్మకం గులాబీ బాస్ లో ఎక్కువని చెబుతారు. ఈ కారణంతోనే ఈ మధ్యన ముగిసిన ఎన్నికల్లో 90 సీట్లకు తగ్గవన్న అంచనాల్ని ఓపెన్ గా చెప్పేయటమే కాదు.. ఎవరైనా అది కష్టమన్న మాట చెబితే.. వారిని దూరం పెట్టిన పరిస్థితి. ఎన్నికల ఫలితాలువెలు వడటం.. తాము చెప్పుకున్న తొంభై సీట్ల సంగతి తర్వాత.. కీలకమైన పోలింగ్ ముందు నాటికి 75కు తగ్గవన్న సీట్లు కూడా రాకుండా కేవలం 39 సీట్లకు పరిమితం కావటం తెలిసిందే. అంటే తాను అంచనా వేసుకున్న సీట్లలో సగం కంటే ఒక్క సీటు మాత్రమే అదనంగా వచ్చింది. ఈ ఫలితాల షాక్ తో గులాబీ బాస్ తో పాటు.. ఆయన పరివారానికి దిమ్మ తిరిగిపోయిన పరిస్థితి. బీఆర్ఎస్ కు వచ్చిన 39 సీట్లలో దాదాపు 15 సీట్లు గ్రేటర్ పరిస్థితిలో రాకుంటే పరిస్థితి మరింత దారుణంగా ఉండేదన్నది తెలిసిందే.

కేసీఆర్ ఒకటి తలిస్తే.. తెలంగాణ ప్రజలు మరొకటి తలిచారు. హ్యాట్రిక్ కొట్టాలన్న కేసీఆర్ ఆశలపై ప్రజలు నీళ్లు చల్లారు. దీంతో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత బీఆర్ఎస్ తొలిసారిగా ఓటమి పాలైంది. 2014, 2018 అసెంబ్లీ ఎన్నికల్లో మంచి మెజారిటీతో గెలిచిన గులాబీ పార్టీ ప్రస్తుత ఎన్నికల్లో మాత్రం తన ఓటమిని తానే కొని తెచ్చుకుంది. కర్ణుడి చావుకు సవాలక్ష కారణాలు అన్న తరహాలో బీఆర్ఎస్ ఓటమికి కూడా అన్నే కారణాలు ఉన్నాయని తెలంగాణ ప్రజలు భావిస్తున్నారు. ముఖ్యంగా పార్టీ పేరు మార్పు బీఆర్ఎస్ ఓటమికి కారణమని విశ్లేషిస్తున్నారు. ఎన్నికలకు ఏడాది కూడా సమయం లేని పరిస్థితుల్లో జాతీయ రాజకీయాలపై పోరాటం చేస్తామంటూ కేసీఆర్ తమ పార్టీ టీఆర్ఎస్ పేరును బీఆర్ఎస్‌గా మార్చారు. నిజానికి టీఆర్ఎస్ పేరు ఆ పార్టీకి సెంటిమెంట్‌గా మారిందనే చెప్పాలి. తెలంగాణ కోసం కొట్లాడి పోరాటం చేసి సాధించామని చెప్పుకునే కేసీఆర్ తన పార్టీ పేరులో తెలంగాణ తీసివేయడం పెద్ద మైనస్ అని అందరూ చర్చించుకుంటున్నారు.

ఇలాంటివేళ.. బీఆర్ఎస్ బాస్ చేసిన తప్పులు.. తీసుకున్న నిర్ణయాల్లోని లోపాల్ని కేసీఆర్ ఎదుట ప్రస్తావించే సాహసానికి తెర తీసినట్లుగా చెబుతున్నారు. దీనికి తోడు మీడియాలోనూ.. సోషల్ మీడియాలోనూ సాగుతున్న చర్చలు గులాబీ బాస్ మీద తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నట్లుగా చెబుతున్నారు.

మరోవైపు ఎన్నో కోట్లు ఖర్చు పెట్టి నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టులో మేడిగడ్డ ప్రాజెక్టు కుంగిపోవడంతో కేసీఆర్ పార్టీకి పెద్ద దెబ్బ తగిలింది. అవినీతి, అక్రమాల కారణంగానే ప్రాజెక్టు కుంగిపోయిందని ప్రతిపక్షాలు దుమ్మెత్తి పోయడం ప్రజలు గమనించారు. బీఆర్ఎస్ ఓడిపోవడానికి మరో ప్రధాన కారణం యువత. రాష్ట్రంలో నిరుద్యోగులు ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకతతో ఉన్నారు. సరైన విధానం లో ఉద్యోగాల నోటిఫికేషన్‌లు ఇవ్వకపోవడం, టీఎస్‌పీఎస్సీలో పేపర్ లీకులు బీఆర్ఎస్ పార్టీకి తలనొప్పిగా మారాయి. ఆయా అంశాలను కేసీఆర్ సరిగ్గా డీల్ చేయలేదని ఆరోపణలు కూడా ఉన్నాయి. పేపర్ లీకుల అంశం విద్యార్థులను చికాకు పెట్టింది. రైతు బంధు పథకం కౌలు రైతులకు ఇవ్వకపోవడం కూడా బీఆర్ఎస్ పార్టీకి మైనస్ అని ప్రచారం జరుగుతోంది. పలు పథకాలను బీఆర్ఎస్ అమలు చేసినా అప్పటికే చాలా ఆలస్యం అయిపోయింది. వికలాంగులకు పెన్షన్ పెంచడం, లబ్ధిదారులకు డబుల్ బెడ్‌రూం ఇళ్ల కేటాయింపు వంటి అంశాలు ఎన్నికలకు రెండు నెలల ముందే కేసీఆర్ చేపట్టారు. పదేళ్లు పాలించిన కేసీఆర్ ఆయా పథకాలను గతంలోనే అమలు చేసి ఉంటే తమ పార్టీకి ప్రజల్లో మైలేజ్ పెరిగి ఉండేది. పదేళ్లు పాలించిన బీఆర్ఎస్ నేతల్లో గర్వం, అహంకారం పెరగడం కూడా ప్రజల్లో వ్యతిరేకతకు కారణమైంది. ఎన్నికలకు ముందు పలువురు కీలక నేతలు పార్టీకి రాజీనామా చేయడం కూడా బీఆర్ఎస్‌కు మైనస్ అయ్యింది.

తన పరిధి.. బలం ఉన్న తెలంగాణను దాటేసి.. దేశం మొత్తాన్ని విస్తరించాలన్న ఉద్దేశంతో టీఆర్ఎస్ పేరును బీఆర్ఎస్ పేరుగా మార్చేయటం పార్టీకి పెద్ద మైనస్ గా మారిందన్నమాట పలువురి నోట వినిపిస్తోంది. టీఆర్ఎస్ ను బీఆర్ఎస్ గా మార్చిన నాటి నుంచి పార్టీకి ఎదురుదెబ్బలు తగలటమే కాదు.. పవర్ చేజారిన విషయాన్ని కేసీఆర్ సైతం గుర్తించినట్లుగా చెబుతున్నారు. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం ఇప్పటికిప్పుడు కాకున్నా.. రానున్న రోజుల్లో ఇప్పుడున్న బీఆర్ఎస్ స్థానే టీఆర్ఎస్ గా మార్చటం ద్వారా పూర్వ వైభవం ఖాయమంటున్న వాదనకు సానుకూలంగా స్పందిస్తున్నట్లు చెబుతున్నారు. ఏమైనా.. త్వరలోనే బీఆర్ఎస్ కాస్తా మరోసారి టీఆర్ఎస్ గా మారటం ఖాయమంటున్నారు. మరేం జరుగుతుందో చూడాలి.


# నిరంకుశ నియంత్రణకు దారితీస్తున్న టెలికమ్యూనికేషన్ బిల్లు

- అత్యంత క్రూరమైన చట్టం అమలుకు కేంద్రం రెడీ
- కమ్యూనికేషన్‌లపై పూర్తి నియంత్రణకు చట్టాలు
- ఇంటర్నెట్‌లో కమ్యూనికేట్ చేసే ప్రతి ఒక్కరినీ శిక్షించడానికి వెసులుబాటు
- ప్రతి అంశంపై పోలీసులు నిరంతరం పర్యవేక్షించేందుకు వీలు
- స్పెక్ట్రమ్ కేటాయింపులు సుప్రీంకోర్టు తీర్పు పునః సమీక్షించే అవకాశం

డా. యం. సురేష్ బాబు
9989988912

పార్లమెంటులో ప్రవేశపెట్టిన టెలికమ్యూనికేషన్స్ బిల్లు 2023 అత్యంత క్రూరమైన చట్టం. ఇది వైర్డు, ఎలక్ట్రానిక్, ఆప్టికల్ మొదలైన వాటితో సహా ఏదైనా రూపంలో ప్రసారం చేయబడే, విడుదలయ్యే, స్వీకరించబడే ప్రతి సందేశం పై ప్రభుత్వ నియంత్రణ బలవంతం చేస్తుంది. బిల్లులోని సందేశం యొక్క నిర్వచనం సైన్, సిగ్నల్, రచన, వచనం, చిత్రం, ధ్వని, వీడియో, డేటా స్ట్రీమ్, ఇంటెలిజెన్స్ లేదా టెలికమ్యూనికేషన్ ద్వారా పంపబడిన సమాచారము. ఇది చాలా విస్తృతమైనది, భారతదేశ సరిహద్దుల్లోని ప్రతి ఇంటర్నెట్/డిజిటల్ యాప్ రాబోయే చట్టానికి లోబడి ఉండాలి. ఈ బిల్లు కొత్త అధికార పాలనను సృష్టిస్తోంది, ఇక్కడ ఏదైనా టెలికమ్యూనికేషన్ సేవ భారతదేశంలో పని చేయడానికి అధికారం కోసం దరఖాస్తు చేసుకోవాలి. టెలికమ్యూనికేషన్ సందేశాల విస్తృత నిర్వచనంతో, ఇది అక్కడ ఉన్న ప్రతి సోషల్ మీడియా అప్లికేషన్‌కు ఆదర్శంగా వర్తిస్తుంది – వాట్సప్ , ఫేస్బుక్ , ఎక్స్, ఇన్‌స్టాగ్రామ్ మొదలైనవి. ఈ బిల్లు తప్పనిసరిగా ఇంటర్నెట్‌కు లైసెన్స్ పాలనను తెస్తుంది. చట్టాన్ని పాటించని సేవలు భారతదేశంలో టిక్‌టాక్ లాగా బ్లాక్ చేయబడవచ్చు లేదా నిషేధించబడవచ్చు. దేశంలోని ఇంటర్నెట్ కంపెనీలు మరి యు స్టార్టప్‌ల యొక్క ప్రముఖ పరిశ్రమ సంస్థ అయిన ఇంటర్నెట్ మొబైల్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా, నియంత్రణ నుండి ఓవర్-ది-టాప్ ప్లాట్‌ఫారమ్‌లను తొలగించే బిల్లును స్వాగతించింది. ఇది తప్పుడు సంకేతంగా భావించవచ్చు, ఎందుకంటే ఈ బిల్లు ప్రతి ఇంటర్నెట్ కంపెనీ అధికార పాలన, దానిలోని సమ్మతి అవసరాలతో తీవ్ర ప్రభావాన్ని చూపుతుంది. టెలికమ్యూనికేషన్స్ బిల్లు ఇంటర్నెట్ యొక్క నిరంకుశ నియంత్రణకు పునాది వేస్తుంది పురాతన వలస చట్టాలను భర్తీ చేసినందుకు టెలికాం పరిశ్రమచే బిల్లు ప్రశంసించబడుతుండగా, టెలికమ్యూనికేషన్ బిల్లు 2023 భారత ప్రభుత్వానికి దాని సంస్థలకు ఈ వలస చట్టాల కంటే పెద్ద నియంత్రణను అందిస్తుంది. అన్ని రకాల కమ్యూనికేషన్‌లపై పూర్తి నియంత్రణను కలిగి ఉండేలా ప్రభుత్వం రెండు చట్టాలను తీసుకువస్తోంది. ఇంటర్నెట్‌లో కమ్యూనికేట్ చేస్తున్న ప్రతి ఒక్కరినీ నియంత్రించడానికి శిక్షించడానికి ప్రభుత్వాన్ని అనుమతిస్తుంది. ఇది అక్షరాలా ప్రతి ఒక్కరినీ వారి నియంత్రణలోకి తీసుకువస్తోంది, స్వతంత్ర యూట్యూబ్ ఛానెల్‌లు ఉన్న వ్యక్తులపై లేదా ఇక్కడ వీడియోలను పోస్ట్ చేసే ట్విట్టర్ జర్నలిస్టులపై కూడా ప్రభుత్వం పరిధిలోకి వస్తారు. ప్రసార నెట్‌వర్క్‌లు లేదా ప్రసార సేవల నుండి కూడా దాడి చేసి పరికరాలను స్వాధీనం చేసుకునేందుకు 'అధీకృత అధికారులకు' అధికారాలను ఇస్తుంది. ఏదైనా టెలికమ్యూనికేషన్ సేవలు లేదా నెట్‌వర్క్‌ను నియంత్రించడానికి కేంద్రాన్ని అనుమతిస్తుంది. ఏ వ్యక్తి నుండి ఏదైనా సందేశాన్ని అడ్డగించవచ్చు లేదా నిర్బంధించవచ్చు. సంబంధిత అధికారికి అర్థమయ్యే ఆకృతిలో ఈ సందేశాలను బహిర్గతం చేయమని ఏ వ్యక్తినైనా బలవంతం చేయడానికి కేంద్రం అనుమతిస్తుంది. మోడీ ప్రభుత్వం 2024 ఎన్నికలకు ముందు అన్ని రకాల సమాచారాన్ని నియంత్రించడానికి ఓవర్‌డ్రైవ్‌లో స్పష్టంగా ఉంది

టెలికమ్యూనికేషన్స్ బిల్లు 2023 ఇండియన్ టెలిగ్రాఫ్ యాక్ట్ 1885 మరియు ఇండియన్ వైర్‌లెస్ టెలిగ్రాఫీ యాక్ట్ 1933 యొక్క కలోనియల్ చట్టాలను భర్తీ చేస్తుంది. . పురాతన వలస చట్టాలు భర్తీ చేసినందుకు టెలికాం పరిశ్రమచే బిల్లు ప్రశంసించబడుతుండగా, టెలికమ్యూనికేషన్ బిల్లు 2023 భారత ప్రభుత్వానికి మరియు దాని సంస్థలకు ఈ వలస చట్టాల కంటే పెద్ద నియంత్రణను అందిస్తుంది. బిల్లులోని నిబంధనలు పబ్లిక్ ఎమర్జెన్సీ లేదా సేఫ్టీ సందర్భంలో ఏదైనా టెలికమ్యూనికేషన్ సర్వీస్ లేదా నెట్‌వర్క్‌ని స్వాధీనం చేసుకోవడానికి కేంద్ర ప్రభుత్వం లేదా రాష్ట్ర ప్రభుత్వం అనుమతిస్తాయి. ఇది కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ అధికారులు ఒకే వ్యక్తి లేదా వ్యక్తుల తరగతి నుండి సందేశాలను అడ్డగించడానికి లేదా నిర్బంధించడానికి లేదా ప్రసారం చేయడానికి అనుమతిస్తుంది. ప్రజల భద్రత కోసం మొత్తం టెలికాం నెట్‌వర్క్‌లోని ప్రతి సందేశాన్ని నియంత్రించడానికి, గూఢచర్యం చేయడానికి ఈ ఒక్క చర్య అధికారులకు అపారమైన అధికారాలను ఇస్తుంది. టెలికమ్యూనికేషన్ సేవల ద్వారా ప్రతి సోషల్ మీడియా వినియోగదారుని బయోమెట్రిక్ ధృవీకరణను బిల్లు తప్పనిసరి చేస్తుంది. ఇది అన్ని రకాల కమ్యూనికేషన్‌ల గుర్తింపును తన పరిధిలోకి తీసుకుంటుంది. ఇంటర్నెట్‌లో భారతదేశం యొక్క కవైసి పాలనను నెట్టివేస్తుంది. ఈ నిబంధనల యొక్క శక్తిని వివరించడానికి, రైతుల నిరసన సమయంలో ట్వీట్ చేసే ప్రతి వ్యక్తి యొక్క అన్ని వివరాలను యాక్సెస్ చేయడానికి, నిర్దిష్ట హ్యాష్‌ట్యాగ్ లేదా కీవర్డ్‌తో ప్రతి సందేశాన్ని ఆపడానికి లేదా వ్యక్తులు వారి స్వంత ఖాతాలను యాక్సెస్ చేయకుండా నిరోధించడానికి పనికివస్తుంది. ఈ బిల్లులోని ప్రతి అంశం పోలీసులు గూఢచార సంస్థ నిరంతరం పర్యవేక్షించేందుకు వీలు కల్పిస్తుంది, ఇంటర్నెట్ షట్‌డౌన్‌లను నివారించడానికి ఇన్ఫర్మేషన్ టెక్నాలజీపై పార్లమెంటరీ కమిటీ సిఫార్సుపై ప్రత్యామ్నాయ మెకానిజమ్‌ల కోసం ప్రత్యామ్నాయంగా మెసేజ్‌లను నిలుపుదల చేయడానికి అన్ని నిబంధనలను బిల్లు కలిగి ఉంది. ఇంటర్నెట్ యాక్సెస్ సమస్య టెలికమ్యూనికేషన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ యొక్క ప్రధాన అంశం. మారుమూల ప్రాంతాలకు యాక్సెస్ సమస్యలను పరిష్కరించడానికి, ప్రత్యామ్నాయంగా ఉపగ్రహ ఆధారిత ఇంటర్నెట్ అన్వేషించబడింది. దీని కోసం స్పెక్ట్రమ్ కేటాయింపులు వివాదాస్పదంగా ఉన్నాయి.



స్పెక్ట్రమ్ కేటాయింపులు సుప్రీంకోర్టు తీర్పును పునః సమీక్షించనున్నారు. కేవలం అడ్మినిస్ట్రేటివ్ అనుమతులను ఉపయోగించి స్పెక్ట్రమ్ కేటాయింపులు సరైన ప్రక్రియ లేకుండా అక్రమ కేటాయింపులు వలన స్కామ్‌లకు దారితీయవచ్చని భావిస్తున్నారు . ఇది కేవలం ప్రజా భద్రత కోసం అందించబడిన నిబంధనలు అయితే, బిల్లులోని జాతీయ భద్రతా నిబంధనలను తెలియజేయబడినట్లు దేశాలు లేదా వ్యక్తుల నుండి నిర్దిష్ట టెలికమ్యూనికేషన్ పరికరాలు మరియు టెలికమ్యూనికేషన్ సేవల వినియోగాన్ని నిలిపివేయడానికి, తొలగించడానికి లేదా నిషేధించడానికి కేంద్ర ప్రభుత్వానికి అనుమతిస్తాయి. టిక్ టాక్ నిషేధించబడినట్లుగా, దేశాలు లేదా వ్యక్తుల నుండి ఇలాంటి కమ్యూనికేషన్ మరియు మీడియా అప్లికేషన్‌లను బ్లాక్ చేయవచ్చు.

జాతీయ భద్రతా నిబంధనలు ఎన్‌క్రిప్షన్, సైబర్ సెక్యూరిటీ మరియు కమ్యూనికేషన్‌లో డేటా ప్రాసెసింగ్‌తో సహా పరికరాలు మరియు సేవల కోసం టెలికాం ప్రమాణాలను నిర్దేశించడానికి కేంద్ర ప్రభుత్వాన్ని అనుమతిస్తాయి. టెలికమ్యూనికేషన్ పరికరాల భద్రతా ప్రమాణాలు నిజానికి ముఖ్యమైనవి, భారత ప్రభుత్వానికి వాటిపై నియంత్రణ లేకపోతే జాతీయ భద్రతకు హానికరం. 5జి మౌలిక సదుపాయాలను నిర్మించడానికి హువాయి మరియు జెడ్టిఈ వంటి చైనీస్ కంపెనీలను అనుమతించకపోవడంపై ప్రపంచ వ్యాప్తంగా ఉన్న భౌగోళిక రాజకీయ వివాదాలతో ఇది చూడాలి. భారతదేశం కూడా తన టెలికమ్యూనికేషన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌లో భాగంగా ఎలాంటి చైనీస్ పరికరాలను కోరుకోవడం లేదు. వాట్సాప్ సిగ్నల్ మెసెంజర్‌ల ఎన్‌క్రిప్షన్‌ను విచ్ఛిన్నం చేయాలనే ప్రభుత్వ ఆసక్తిని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ఏర్పాటు చేసిన టెలికమ్యూనికేషన్ సేవల కోసం ఎన్‌క్రిప్షన్ ప్రమాణాల సమస్య పెను ప్రమాదకరంగా ఉండవచ్చు. ఇంటర్నెట్ కమ్యూనికేషన్ ఎన్‌క్రిప్ట్ చేయబడింది నేషన్ స్టేట్ నిఘా కార్యక్రమాల నుండి తప్పించుకోవడానికి ఎన్‌క్రిప్షన్ వైపు ఎక్కువగా నెట్టబడుతోంది. మెటా ఇటీవలే సిగ్నల్ ప్రోటోకాల్‌ని ఉపయోగించి ఫేస్‌బుక్ మెసెంజర్ ఇన్‌స్టాగ్రామ్ నుండి ఎండ్-టు-ఎండ్ ఎన్‌క్రిప్షన్‌కు సందేశ సేవలను తరలించింది. దేశంలో వాక్ స్వతంత్రం స్వేచ్ఛ హరించి వేయడానికి , బహిరంగంగా మాట్లాడే కొంతమందిని శిక్షించి ప్రజల నోర్లు మూయించాలని ఆలోచన. ఈ బిల్లులు నిరంకుశ నియంత్రణకు పునాది వేస్తున్నాయి.



జనక మోహన రావు దుంగ
8247045230

# గాజా ఆకలితో ఆర్త నాదాలతో గజ గజ

- తాగటానికి నీళ్లు కూడా కరువైన పరిస్థితి
- రోగులకు వైద్యం అందించే స్థితిలో లేని వైద్యులు
- ప్రసవించే స్త్రీలకు సహాయపడే పరికరాల లేమి
- కానరాని యాంటీబయాటిక్స్ మరియు ఇతర ఔషధాలు
- శిథిలాల కింద ఖననం కాబడ్డ పౌరులు

గాజా ఆసుపత్రులలో రోగులు నొప్పితో కేకలు పెడుతూ మాకు తాగడానికి కనీసం మంచి నీరు అయినా ఇవ్వండి అని రోధిస్తున్నారంటే అక్కడి పరిస్థితి ఎంత దయనీయంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఇక్కడ వైద్య సిబ్బందికీ ఆహారం, నీరు, వాహనాలకు ఇంధనం లేదు. గాజాకు ఉత్తరాన్న యే ఒక్క ఆసుపత్రి రోగులకు వైద్యం అందించే స్థితిలో లేని కారణాన గాయపడిన వారు, శస్త్రచికిత్స అవసరం అయ్యే వారు, చావుకు దగ్గరలో ఉన్నారని, గాజాలోని 36 ఆసుపత్రులలో కేవలం తొమ్మిది మాత్రమే పాక్షికంగా పని చేస్తున్నాయని ఐక్యరాజ్య సమితికి చెందిన ప్రపంచ ఆరోగ్య సంస్థ బృందం డిసెంబర్ 20 తేదీన వెల్లడించింది. అవి కూడా దక్షిణాన ఉన్నాయి. ఉత్తర గాజాకు ఇప్పుడు అత్యవసరమైన మందులు, ఇంట్రావీనస్ ద్రవాలు, శస్త్రచికిత్సకు మరియు గాయపడిన వారికి చికిత్స చేయడానికి, ప్రసవించే స్త్రీలకు సహాయపడే పరికరాలు అధికంగా కావాలని అని తెలిపింది. ఆసుపత్రులలో శరీరంలోని చాలా అవయవాలను కోల్పోయిన వారి పరిస్థితి చూసి వైద్యులు యేమీ చేయలేక నిస్సహాయ స్థితిలో దిక్కు తోచని పరిస్థితులలో ఉన్నారు. ఇది ఇప్పుడు ఆసుపత్రి కంటే ధర్మశాల ( అవసానదశలోనున్న రోగులను ఉంచే నిలయం ) లా కనిపిస్తుంది.

ప్రస్తుతం ఇవి ప్రజలు చనిపోవడానికి వేచి ఉన్న ప్రదేశం, మేము వారిని సురక్షితమైన ప్రదేశానికి తరలించగలిగితే తప్ప, వారు సంరక్షణ పొందలేరు అని డబ్ల్యు హెచ్ ఒ ప్రతినిధులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆక్రమిత పాలస్తీనా భూభాగంలో ప్రపంచ అరోగ్య సంస్థ ప్రతినిధి మరియు ఇప్పుడు అక్కడ పనిచేస్తున్న యు యన్ మానవతా కోఆర్డినేటర్ డాక్టర్ రిచర్డ్ పీపర్‌కార్న్ జెరూసలేం నుండి మాట్లాడుతూ ఇక్కడ శస్త్రవైద్యులు మరియు ఇతర నిపుణులతో సహా ఇంధనం, విద్యుత్, వైద్య సామాగ్రి మరియు ఆరోగ్య కార్యకర్తల కొరత కారణంగా ఇప్పుడు ఆపరేటింగ్ థియేటర్లు ఉత్తరాన మూసివేయ బడ్డాయని అన్నారు. అల్ అహ్లీ అరబ్ హాస్పిటల్‌లో జూనియర్ డాక్టర్లు మరియు నర్సులు కలిపి దాదాపు 10 మంది సిబ్బంది హాస్పిటల్ గ్రౌండ్‌లోని చర్చిలో ఆశ్రయం పొందుతున్న దాదాపు 80 మంది రోగులకు ప్రథమ చికిత్స అందిస్తున్నారు. వారిలో కొందరు తీవ్రంగా గాయపడినవారు, రెండు వారాలుగా శస్త్రచికిత్స కోసం వేచి ఉన్నవారు, ఆపరేషన్ చేయబడ్డవారు ఉన్నారు. వారికి ఆపరేషన్ తర్వాత ఇన్ఫెక్షన్ వచ్చే ప్రమాదం ఉంది. ఈ రోగులందరూ కదలలేరు మరియు బతికే అవకాశం కోసం వారికి ఇప్పుడు అర్జెంటుగా యాంటీబయాటిక్స్ మరియు ఇతర ఔషధాల అవసరం ఉంది. నేటికి గాజాలో 19,667 మంది పాలస్తీనియన్లు మరణించారని వీరిలో 70 శాతం మంది మహిళలు మరియు పిల్లలు ఉన్నట్లు 52,586 మందికి పైగా గాయపడ్డారని ఇంకా చాలా మంది తప్పిపోయారని లేదా శిథిలాల కింద ఖననం చేయబడి ఉండవచ్చని గాజా ఆరోగ్య అధికారులు తెలిపినట్లు యు యన్ ఒ సి హెచ్ ఎ ( మానవతా వ్యవహారాల సమన్వయం కోసం ఐక్యరాజ్యసమితి కార్యాలయం ) తెలిపింది. తీవ్రమైన పోరాటం, విద్యుత్ కొరత, పరిమిత ఇంధనం మరియు అంతరాయం కలిగించిన టెలికమ్యూనికేషన్‌లు గాజాలోని ప్రజలకు ప్రాణాలను రక్షించే సహాయాన్ని అందించడానికి యు యన్ యొక్క సంఘటిత ప్రయత్నాలను తీవ్రంగా నిరోధించాయి మరియు పెద్ద ఎత్తున మానవతా కార్యకలాపాలకు అనుమతించే పరిస్థితులు తక్షణమే పునఃస్థాపించబడాలి అని యు యన్ సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెర్రెస్ తెలిపారు. యు యన్ వరల్డ్ ఫుడ్ ప్రోగ్రాం తో సహా మానవతావాదులు గురువారం ప్రచురించిన కొత్త ఆహార భద్రతా నివేదిక ప్రకారం, గాజాలోని నాలుగు కుటుంబాలలో ఒకటి కంటే ఎక్కువ మంది ఆకలిని విపత్తును అనుభవిస్తున్నారని తెలిపింది. సమీకృత ఆహార భద్రత దశ వర్గీకరణ (ఐ పి సి) నివేదిక నుండి వచ్చిన డేటా ప్రకారం విధ్వంసానికి గురైన ఎన్‌క్లేవ్‌లో తగినంత ఆహారం, పరిశుభ్రమైన నీరు, ఆరోగ్యం మరియు పారిశుద్ధ్య సేవలను పునరుద్ధరించకపోతే, కరువు వచ్చే ప్రమాదం ఉందని యు యన్ వరల్డ్ ఫుడ్ ప్రోగ్రాం నిర్ధారించింది. అంతర్జాతీయంగా గుర్తించబడిన శాస్త్రీయ ప్రమాణాల ప్రకారం, ఆకలి సంక్షోభాల తీవ్రత మరియు పరిమాణాన్ని నిర్ణయించడానికి ఐ పి సి ప్లాట్‌ఫారమ్ డేటాను విశ్లేషిస్తుంది. గాజా మొత్తం జనాభాలో దాదాపు 2.2 మిలియన్ల ప్రజలు సంక్షోభంతో లేదా తీవ్రమైన ఆహార అభద్రతతో జీవిస్తున్నారని ఈ గణాంకాలు చూపిస్తున్నాయి. గజాన్‌లలో కేవలం పావు వంతు (26 శాతం) మంది (576,600 మంది) తమ సామాగ్రి మరియు జీవించే సామర్థ్యాలను కోల్పోయారని మరియు ఇప్పుడు విపత్తు ఆకలి (ఐ పి సి ఫేజ్ 5) మరియు ఆకలిని ఎదుర్కొంటున్నారని ఇది హైలైట్ చేస్తుంది. డబ్లూ ఈ రాబోయే వారాలపాటు ఉండే విపత్తు గురించి డబ్లు ఎఫ్ పి హెచ్చరించింది .వారు కోరుతున్న సురక్షితమైన, స్థిరమైన అందుబాటు లేకుండా ఉంటే పరిస్థితి నిరాశాజనకంగా మారుతుందని మరియు గాజాలో ఎవరూ ఆకలి నుండి సురక్షితంగా ఉండలేరు అని ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సిండి మెక్‌కెయిన్ అన్నారు. ఐ పి సి ప్రకారం తీవ్రమైన సంఘర్షణ మరియు పరిమిత మానవీయ ప్రవేశం యొక్క ప్రస్తుత పరిస్థితి కొనసాగితే రాబోయే ఆరు నెలల్లో కరువు సంభవించే ప్రమాదం ఉంది.

(మిగతా రేపటి సంచికలో)

## పంటలకు యూరియా వినియోగం తగ్గించే విధంగా అవగాహన కార్యక్రమాలు

● పంట ఉత్పత్తులను సకాలంలో రైతుల నుంచి సేకరించి రైతులకు అండగా నిలబడాలని సూచన ● పంట ఉత్పత్తుల డిమాండ్లను అధ్యయనం చేయాలని ఆదేశాలు: తుమ్మల నాగేశ్వరరావు

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: యూరియా వినియోగం తగ్గించే విధంగా రైతులకు అవగాహన కార్యక్రమాలను రూపొందించాలని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అధికారులకు సూచించారు.



శుక్రవారం తెలంగాణ మార్క్ ఫెడ్ కార్యకలాపాలపై మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. సమీక్షలో మార్క్ ఫెడ్ జనరల్ మేనేజర్, మేనేజర్ ప్రొక్యూర్మెంట్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పంట ఉత్పత్తులను సకాలంలో రైతుల నుంచి సేకరించి రైతులకు అండగా నిలబడాలని సూచించారు. ఎరువుల సరఫరా, పంట ఉత్పత్తుల కొనుగోళ్లపై మంత్రి... అధికారుల నుంచి ఆరా తీశారు. రైతులకు మద్దతు ధర వివరాలను తెలుసుకున్నారు. ఇతర రాష్ట్రాలతో సమన్వయం చేసుకొని పంట ఉత్పత్తుల డిమాండ్లను అధ్యయనం చేయాలని ఆదేశించారు. ఇతర రాష్ట్రాల మార్క్ ఫెడ్ నిర్వహించే కార్యకలాపాలను తెలుసుకొని విధానాలు రూపకల్పన చేయాలన్నారు. సహకార సంఘాల ద్వారా రైతులకు అవసరమైన అన్ని రకాల ఎరువులను అందుబాటులో ఉండేవిధంగా చూడాలన్నారు. మార్క్ ఫెడ్ చేపట్టే అన్ని కార్యకలాపాలు రైతులకు అండగా ఉండేలా ఉపయోగపడాలన్నారు. సంస్థ నష్టాలను తగ్గించుకొని లాభాలను గడించే విధంగా సంస్థ చర్యలు తీసుకోవాలన్నారు.

# భారత్‌ను చైనాతో పోల్చొద్దు..!

మోదీ కీలక వ్యాఖ్యలు



● ఇతర ప్రజాస్వామ్య దేశాలతో పోల్చాలి ● చైనా ప్రజాస్వామ్య దేశం కాదని గుర్తించాలి ● అక్కడ నియంతృత్వ పాలన ఉందని తెల్పుకోండి ● ఇక్కడ నిరుద్యోగం, అవినీతి, పాలనాపరమైన అడ్డంకులు లేనేలేవు ● జరుగుతున్న ఆందోళనలు అసమంజసం

ఢిల్లీ: ఆర్థికవృద్ధి విషయంలో భారత్ ను పదేపదే చైనా తో పోల్చడాన్ని ప్రధాన మంత్రి నరేంద్రమోదీ ) వ్యతిరేకించారు. ఓ ఆంగ్ల పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈ విషయాన్ని ప్రస్తావించారు. మన పొరుగున ఉన్న చైనా ప్రజాస్వామ్య దేశం కాదని, అక్కడ నియంతృ్వత్వ పాలన ఉందని విమర్శించారు. ఈ సందర్భంగా దేశంలో నిరుద్యోగం, అవినీతి, పాలనాపరమైన అడ్డంకులు, నైపుణ్యాల అంతరం ఉందంటూ వ్యక్తమవుతున్న ఆందోళనలను కూడా ప్రధాని తోసిపుచ్చారు. ఆర్థిక వృ్వద్ధి గురించి మాట్లాడేటప్పుడు భారత్ను చైనాతో పోల్చడం సరికాదు. ఢిల్లీని ఇతర ప్రజాస్వామ్య దేశాలతో పోలిస్తే మరింత సముచితంగా ఉంటుంది. ఎందుకంటే మా పొరుగు దేశంలో ప్రజాస్వామ్య పాలన లేదు అని మోదీ వ్యాఖ్యానించారు. ఇక, అవినీతి, నిరుద్యోగం వంటి సవాళ్లే ఉంటే.. ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృ్వద్ధి చెందుతున్న దేశంగా భారత్ గుర్తింపు సాధించేది కాదని అన్నారు. ప్రపంచ స్థాయి కంపెనీల్లో భారత సంతతి వ్యక్తులు సీఈవో హోదాల్లో ఉన్నారు. భారత్లో నైపుణ్యాల అంతరం లేదని చెప్పేందుకు ఇదే సరైన ఉదాహరణ అని మోదీ తెలిపారు. విదేశీ కంపెనీలను ఆకర్షించడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పెట్టుబడులకు అనుకూలమైన పరిస్థితులను కల్పిస్తోందని ప్రధాని ఈ సందర్భంగా వెల్లడించారు. తద్వారా ప్రపంచ స్థాయి కంపెనీలు భారత్లో తమ కార్యకలాపాలను మరింత విస్తరించేందుకు అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు.

ఇదే ఇంటర్వ్యూలో ప్రధాని మోదీ పలు కీలక అంశాల గురించి ప్రస్తావించిన విషయం తెలిసిందే. భారత్లో మైనార్టీలను అణచివేస్తున్నారన్న విమర్శలపై ఆయన స్పందిస్తూ.. వివిధ రకాల వేదికలపై విమర్శకులు(విపక్షాలు) తమ అభిప్రాయాన్ని స్వేచ్ఛగా వెల్లడిస్తారు. అలాంటప్పుడు ఆరోపణలకు సమాధానం చెప్పి.. వాటిని ఖండించే హక్కు అవతలి పక్షానికి ఉంటుంది అని మోదీ తెలిపారు.

## గణతంత్ర వేడుకలకు ముఖ్య అతిథిగా ఫ్రాన్స్ అధ్యక్షుడు!

● అమెరికా అధ్యక్షుడు జో బైడెన్‌కు ఆహ్వానం
● హాజరు కాలేనంటూ సమాచారం అందించిన బైడెన్



ఢిల్లీ: 2024 గణతంత్ర వేడుకలకు ముఖ్య అతిథిగా ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మానియేల్ మెక్రాన్ ను ఆహ్వానించినట్లు కేంద్ర అధికారిక వర్గాలు శుక్రవారం వెల్లడించాయి. అంతకుముందు ఈ వేడుకలకు అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ను ఆహ్వానించినట్లు భారత్లోని అమెరికా రాయబారి ఎరిక్ గార్సెట్టి వెల్లడించారు. అయితే, వివిధ కారణాల వల్ల ఈ కార్యక్రమానికి హాజరుకాలేనని బైడెన్ చెప్పినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో ఫ్రాన్స్ అధ్యక్షుడిని ఆహ్వానించినట్లు తెలుస్తోంది. ఈ ఏడాది జులైలో పారిస్లో జరిగిన ఫ్రాన్స్ జాతీయ దినోత్సవ బాస్టిల్ డే పరేడ్ లో ప్రధాని మోదీ ( ముఖ్య అతిథిగా పాల్గొన్న సంగతి తెలిసిందే. మరోవైపు ఈ ఏడాది సెప్టెంబరులో భారత్ వేదికగా దిల్లీలో జరిగిన జీ20 సదస్సులో ఇమ్మానియేల్ మెక్రాన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మెక్రాన్ మాట్లాడుతూ.. భారత్–ఫ్రాన్స్ సంబంధాలను మరింత బలోపేతం చేసే దిశగా ప్రధాని మోదీతో చర్చలు జరిగాయని తెలిపారు. బాస్టిల్ డే పరేడ్కు మోదీ హాజరుకావడాన్ని తమ దేశ ప్రజలు గౌరవంగా భావించారని పేర్కొన్నారు. గత ఏడాది గణతంత్ర వేడుకలకు ఈజిప్ట్ అధ్యక్షుడు అబ్దుల్ ఫతా అల్సీసీ ముఖ్య అతిథిగా హాజరైన విషయం తెలిసిందే.

## నూతన సంవత్సరంపై డిజిపి సమీక్ష

● నార్కోటిక్ బ్యూరో అధికారులు, కమిషనర్లు, ఉన్నతాధికారులతో డీజీపీ సమీక్ష
● డ్రగ్స్ నియంత్రణపై కఠినంగా వ్యవహరించాలని అధికారులకు సూచన
● ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేయాలని ఆదేశాలు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: 2024 నూతన సంవత్సర వేడుకల సందర్భంగా అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ రాష్ట్ర డీజీపీ రవిగుప్తా... నార్కోటిక్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలో డ్రగ్స్ నిర్మూలనపై డీజీపీ రవి గుప్తా శుక్రవారం సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో నార్కోటిక్ బ్యూరో అధికారులు, కమిషనర్లు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ... డ్రగ్స్ నియంత్రణపై కఠినంగా వ్యవహరించాలని అధికారులకు సూచించారు. నూతన సంవత్సరం పేరుతో సంబరాలు జరుపుకుంటారని, అయితే పోలీసు సిబ్బంది అలర్టా ఉండాలన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి గంజాయి, డ్రగ్స్ రాకుండా ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేయాలన్నారు.

## దొంగల లక్ష్యం భారతీయ అమెరికన్లే

### వాషింగ్టన్‌లో పెరుగుతోన్న చోరీలు

● వ్యవస్థీకృత దొంగతనాలు పెరిగినట్లు పోలీసుల వెల్లడి
● వరుస చోరీలతో కలవరపడుతున్న భారతీయులు
● చోరీలు ఎక్కువగా పగటిపూటే చోటుచేసుకుంటున్న వైనం



వాషింగ్టన్: అమెరికాలోని వాషింగ్టన్లో కొంతకాలంగా వరుస చోరీలు కలవరపెడుతున్నాయి. ఇండో అమెరికన్ల ఇళ్లే లక్ష్యంగా వ్యవస్థీకృ్వత దొంగలు ఈ దారుణాలకు పాల్పడుతున్నట్లు తేలింది. రాష్ట్రంలో పలుచోట్ల జరుగుతోన్న ఈ దోపిడీలకు సంబంధించి నిందితులను పట్టుకునేందుకు స్థానిక పోలీసులు త్యేక ఆపరేషన్ చేపట్టారు. వాషింగ్టన్లోని బోథెల్ ప్రాంతంలో ఇటీవల చోరీలు పెరిగాయి. స్నోహోమిష్ కౌంటీ లో ఉన్న భారతీయ అమెరికన్ల నివాసాలే లక్ష్యంగా కేసులు నమోదవుతున్నాయి. ఈ వ్యవస్థీకృ్వత చోరీలు ఎక్కువగా పగటిపూటే చోటుచేసుకుంటున్నాయి. వీటిపై దర్యాప్తు మొదలుపెట్టిన పోలీసులు సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ఈ క్రమంలో స్థానికుల సహకారాన్ని కోరారు. కాన్యన్ క్రీక్ ప్రాంతంలో వరుస చోరీలకు పాల్పడుతున్న అనుమానితుల ఫొటోలనూ స్థానిక పోలీసులు విడుదల చేశారు. ఇక్కడికి వచ్చిన కొత్తలో ఈ పరిసరాలు సురక్షితంగా ఉన్నాయని భావించాం. కానీ, ఇప్పుడు అలా అనిపించడం లేదు. అందుకే.. ప్రస్తుతం ఓ శునకం ఉండగా, అదనంగా మరో దానిని తెచ్చుకునేందుకు ప్రయత్నిస్తున్నాం అని అనూ అనే భారతీయ మహిళ పేర్కొన్నారు. అయితే, ఇక్కడ ఉండే ఇండియన్ అమెరికన్లలో ) ఎక్కువ మందికి స్థానిక పౌరసత్వం లేదని, దాంతో ఆయుధం సమకూర్చుకోవడం కుదరడం లేదని అనూ భర్త రామ్ మీడియాతో అన్నారు. అందుకే ఈ ప్రాంతంలోని భారతీయ అమెరికన్లను దొంగలు లక్ష్యంగా చేసుకుంటున్నారని అభిప్రాయపడ్డారు. ఇలా వాషింగ్టన్లో వరుస చోరీలు జరుగుతోన్న వేళ.. ప్రతిఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు. విలువైన వస్తువులను భద్రపరచుకోవడం, అన్ని కిటికీలు, డోర్లు, యాక్సిస్ పాయింట్లు సరిగ్గా చూసుకోవాలన్నారు.

## కరీంనగర్ ప్రజలకు శుభవార్తను తెలిపిన బండి సంజయ్

● కరీంనగర్ - తిరుపతి రైలు ఇకపై వారానికి 4 రోజులు తిరుగుతుందన్న సంజయ్
● ప్రస్తుతం వారానికి రెండు రోజులు తిరుగుతున్న రైలు
● నేడు కేంద్ర రైల్వే మంత్రిని కలిసిన సంజయ్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: కరీంనగర్ – తిరుపతి మధ్య రైలు ఇకపై వారానికి 4 రోజులు తిరుగుతుందని కరీంనగ్ ప్రజలకు బీజేపీ ఎంపీ బండి సంజయ్ శుభవార్తను తెలియజేశారు. ఇవాళ ఢిల్లీలో కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ను కలిసి కరీంనగర్ నుంచి తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామిని దర్శించుకునే భక్తులు పడుతున్న ఇబ్బందులతో పాటు, ఇతర రైల్వే సంబంధిత సమస్యలను వారి దృ్వష్టికి తీసుకెళ్లడం జరిగిందని ఆయన చెప్పారు. తన వినతికి సానుకూలంగా స్పందించిన రైల్వే మంత్రి కరీంనగర్ – తిరుపతి మధ్య రెండు రోజులు నడుస్తున్న రైలును ఇకపై వారానికి 4 రోజులు నడపాలని అధికారులను ఆదేశించారని తెలిపారు. మరోవైపు పెద్దపల్లి–నిజామాబాద్ రైల్వే లైన్ లో సరైన డ్రైనేజీ వ్యవస్థ లేని కారణంగా ఎదురవుతున్న సమస్యలను వారి దృ్వష్టికి తీసుకెళ్లి, అవసరమైన చోట రోడ్ అండర్ బ్రిడ్జ్ డ్రైనేజీలను మంజూరు చేయాలని కోరగా, సానుకూలంగా స్పందిస్తూ తక్షణమే తగిన చర్యలు తీసుకుంటామన్నారని తెలియజేశారు. అదేవిధంగా కరీంనగర్ – హసన్ పర్తి కొత్త రైల్వే లైన్ సర్వే పనులు త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారని చెప్పారు. జమ్మికుంట రైల్వే స్టేషన్ వద్ద తెలంగాణ ఎక్స్ ప్రెస్, దానాపూర్ ఎక్స్ ప్రెస్, నవజీవన్ ఎక్స్ ప్రెస్, గోరఖ్ పూర్ ఎక్స్ ప్రెస్ తో పాటు మరిన్ని రైళ్లకు హాల్ట్ కల్పించే అంశాన్ని పరిశీలిస్తానని మంత్రి హామీ ఇచ్చారని సంజయ్ వెల్లడించారు.

## వాహనదారులకు గుడ్ న్యూస్

### పెండింగ్ చలాన్లపై ఆఫర్



తెలంగాణ బ్యూరో ప్రతినిధిః వాహనదారులకు తెలంగాణ ప్రభుత్వం మరో గుడ్ న్యూస్ ప్రకటించింది. పెండింగ్ చలాన్లపై మరోసారి భారీ డిస్కౌంట్ ఇచ్చేందుకు తెలంగాణ పోలీసుశాఖ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. పెండింగ్ చలాన్లను త్వరగా చెల్లించేందుకు వాహనదారులకు రాష్ట్ర పోలీసులు బారీ రాయితీ ఇవ్వడానికి రెడీ అయ్యారు. గతంలో ఇచ్చిన దానికన్నా ఎక్కువ డిస్కౌంట్ ఇచ్చేందుకు పోలీసులు ముందుకు వచ్చారు. ఈనెల 26వ తేదీ నుంచి పెండింగ్ చలాన్లు డిస్కౌంట్‌తో కట్టవచ్చని తెలిపింది. ఆర్టీసీ డ్రైవర్స్, తోపుడు బండ్ల వారికి 90 శాతం డిస్కౌంట్, టూవీలర్ చలాన్లకు 80 శాతం డిస్కౌంట్, ఫోర్ వీలర్స్, ఆటోలకు 60 శాతం డిస్కౌంట్ ప్రకటించారు. లారీలతో పాటు ఇతర హెవీ వెహికిల్స్‌కి 50 శాతం డిస్కౌంట్ ఇచ్చారు.

ఆన్‌లైన్‌తో పాటు మీసేవ సెంటర్స్‌లో డిస్కౌంట్‌లో చలాన్స్ పేమెంట్ చేసే అవకాశాన్ని పోలీస్ శాఖ కల్పించింది. 2022లో డిస్కౌంట్ ఇచ్చినప్పుడు తెలంగాణ వ్యాప్తంగా 300 కోట్ల చలాన్స్ వసూలు అయ్యాయి. ఆ తర్వాత జనరేట్ అయిన చలాన్లకు డబ్బులు సరిగా వసూలు కాలేదు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 2 కోట్లకు పైగా చలాన్లు పెండింగ్‌లో ఉన్నాయి. చలాన్లు భారీగా పెరిగిపోతుండడంతో పోలీస్ శాఖ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

## 6 గ్యారెంటీలు సాధ్యం కావని చెప్పేందుకే అసెంబ్లీ సమావేశాలు నిర్వహించినట్టుంది

● బీజేపీ ఎమ్మెల్యేల విమర్శలు ● హామీలను అన్నింటిని ఎప్పుడు అమలు చేస్తారని ప్రశ్నించిన బీజేపీ ఎమ్మెల్యేలు ● కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిపై చర్చ జరపలేదని విమర్శ ● మెగా డీఎస్సీతో పాటు రెండు లక్షల ఖాళీలను భర్తీ చేయాలని డిమాండ్

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్రామ్ రెంటిలను అమలు పరచలేని పక్షంలోనే అసెంబ్లీ సమావేశాలు నిర్వహించినట్లు తెలుస్తోందనీ భారతీయ జనతా పార్టీ శాసనసభ్యులు స్పష్టం చేశారు. శుక్రవారం నాంపల్లిలోని ఆ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యేలు పాయల్ శంకర్, ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా, పైడి రాకేశ్ రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్వేతపత్రాల్లో గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పులపై ఎలాంటి స్పష్టత లేదన్నారు. రూ.1 లక్ష కోట్ల అవినీతి జరిగిందని చెప్పారని.... కానీ కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిపై చర్చ జరపలేదని విమర్శించారు. ఈ అంశంపై చర్చ ఎందుకు జరపలేదు? అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఖజానా ఖాళీ చేసిందనే విషయం కాంగ్రెస్ పార్టీకి కూడా తెలుసునని వారు పేర్కొన్నారు. మహాలక్ష్మి పథకంలో ఒక్క బస్సు ప్రయాణం మాత్రమే అమలు చేశారని, మిగిలిన హామీలు ఎప్పుడు నెరవేరుస్తారో చెప్పాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు సాధ్యం కాదని ప్రజలను మానసికంగా సిద్ధం చేయడానికే అసెంబ్లీ సమావేశాలు నిర్వహించినట్లుగా కనిపిస్తోందని ఎమ్మెల్యేలు ఎద్దేవా చేశారు. మెగా డీఎస్సీతో పాటు రెండు లక్షల ఖాళీలను భర్తీ చేయాలని వారు డిమాండ్ చేశారు.

## ఎట్ హోం కార్యక్రమానికి హాజరైన సీఎం రేవంత్ రెడ్డి

● బొల్లారం రాష్ట్రపతి భవన్‌లో ఎట్ హోమ్‌లో పాల్గొన్న గవర్నర్ తమిళిసై, సీఎం రేవంత్ ● ఎట్ హెూమ్ కార్యక్రమానికి హాజరైన ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, పలువురు మంత్రులు ● బీఆర్ఎస్ కీలక నాయకులు కేటీఆర్, హరీశ్ రావు హాజరు ● చిన్నారితో ఆడుకున్న రాష్ట్రపతి, గవర్నర్, సీఎం



తెలంగాణ, బ్యూరో ప్రతినిధి: హైదరాబాద్ బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో శుక్రవారం సాయంత్రం ఎట్ హోమ్ కార్యక్రమం నిర్వహించారు. ఎట్ హోంకు గవర్నర్ తమిళిసై సౌందరరాజన్, మంత్రులు, మాజీ మంత్రులు, అధికారులు తదితరులు హాజరయ్యారు. ఎట్ హోమ్ కార్యక్రమానికి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు సీతక్క, శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, బీఆర్ఎస్ కీలక నాయకులు కేటీఆర్, హరీశ్ రావు హాజరయ్యారు.

రాష్ట్రపతి ముర్ము, గవర్నర్ తమిళిసై సౌందరరాజన్, ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కూర్చొని సరదాగా మాట్లాడుకున్నారు. రాష్ట్రపతి ముర్ము, గవర్నర్ తమిళిసై, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తదితరులు కాసేపు ఓ చిన్నారితో ఆడుకోవడం విశేషం.

బొల్లారం రాష్ట్రపతి నిలయంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నిర్వహించిన ఏట్ హోమ్ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులతో కలిసి, హాజరైన తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి , శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ , శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ తదితరులు హాజరయ్యారు.

## అవమానిస్తే అడ్డుకుంటాం

● శ్వేతపత్రం వర్సెస్ స్వేదపత్రం ● తగ్గనంటున్న కేటీఆర్ ● నేడే ముహూర్తం!



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలంగాణా రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై శ్వేతపత్రం విడుదల చేసిన . రోజు వారి ఖర్చులకు కూడా అప్పులు తెచ్చుకోవలసిన పరిస్థితిలో రాష్ట్రం ఉందని, బీఆర్ఎస్ పాలనలో 10 సంవత్సరాలలో రాష్ట్రం దివాలా తీసిందని పేర్కొన్నారు. ఆర్థిక అరాచకత్వాన్ని ప్రజలకు చెప్పాల్సిన బాధ్యత తమపై ఉందన్న భట్టి విక్రమార్క తెలంగాణ రాష్ట్ర అప్పులు 6 లక్షల 71 వేల 757 కోట్లని ప్రకటించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడే సమయానికి అప్పులు 72,658 కోట్లుగా ఉంటే, సంవత్సరానికి 24.5 శాతం చొప్పున అప్పులు పెరిగినట్టు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం తీవ్ర ఆర్థిక సంక్షోభంలో ఉన్నట్టు ఆయన వెల్లడించారు. అయితే తెలంగాణ రాష్ట్రాన్ని విఫల రాష్ట్రంగా చూపించాలని ప్రయత్నం చేస్తున్నారని, దానిని ఎట్టి పరిస్థితిలోనూ సహించబోమని తెలంగాణ ప్రగతి ప్రస్థానం దేశ చరిత్రలోనే ఒక సువర్ణ అధ్యాయం అని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. ఈ మేరకు ట్విట్టర్ వేదికగా పోస్ట్ చేసిన ఆయన పగలూ రాత్ర తేడా లేకుండా, రెక్కల కష్టంతో చెమటోడ్చి నిర్మించిన తెలంగాణ ప్రతిష్టను దెబ్బతీస్తే సహించం అంటూ వెల్లడించారు. విఫల రాష్ట్రంగా చూపించాలని ప్రయత్నిస్తే భరించం అని తేల్చి చెప్పారు. అగ్రగామి రాష్ట్రాన్ని అవమానిస్తే ఎట్టిపరిస్థితుల్లో ఊరుకోం అని స్పష్టం చేశారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. అందుకే గణాంకాలతో సహా వాస్తవ తెలంగాణ ముఖచిత్రాన్ని వివరించేందుకు, అప్పులు కాదు, తెలంగాణ రాష్ట్రానికి సృ్వష్టించిన సంపదను ఆవిష్కరించేందుకు తెలంగాణ భవన్ వేదికగా డిసెంబర్ 23వ తేదీ ఉదయం 11 గంటలకు చెమటోడ్చి సాగించిన తెలంగాణ ప్రగతి ప్రస్థానంపై స్వేద పత్రం పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఇవ్వనున్నట్టు వెల్లడించారు.

## ప్రజావాణికి విశేష స్పందన

● పింఛన్లు, ఇళ్లు, ఉద్యోగాలు ఇప్పించాలని పెద్ద ఎత్తున వచ్చిన జనాలు
● తమ సమస్యలపై అధికారులకు ఫిర్యాదులు అందజేస్తున్న వైనం

తెలంగాణ బ్యూరోప్రతినిధి: ప్రజావాణి కార్యక్రమం శుక్రవారం ఉదయం ప్రారంభమైంది. ప్రతి మంగళ, శుక్రవారం ప్రభుత్వం ఈ కార్యక్రమం నిర్వహిస్తోంది. ప్రజా సమస్యలపై ధరఖాస్తులు స్వీకరించేందుకు తెలంగాణ సర్కార్ నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి భారీ స్పందన లభిస్తోంది. ప్రజా భవన్‌లో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. పింఛన్లు, ఇళ్లు, ఉద్యోగాలు ఇప్పించాలని పెద్ద ఎత్తున వచ్చిన జనాలు తమ సమస్యలపై అధికారులకు ఫిర్యాదులు అందజేస్తున్నారు. హోంగార్డులకు సంబధించి 250 మంది తమ సమస్యను ప్రజా భవన్‌లో అధికారులకు విన్నవించుకునేందుకు వచ్చారు. ఈ సందర్బంగా వారు ఏబీఎన్ ఆంధ్రజ్యోతితో మాట్లాడుతూ.. 250 మంది హోంగార్డులం ఉమ్మడి రాష్ట్రంలో పదేళ్లు విధులు నిర్వహించిన తర్వాత.. తమకు ఆర్డర్ కాపీ లేదని 2011లో తీసేశారని, 2014లో తెలంగాణ రాష్ట్రం వచ్చాక తమకు న్యాయం చేయాలని తిరగ్గా.. తిరగ్గా 2018లో మమ్మల్ని విధుల్లోకి తీసుకుంటామని మాజీ సీఎం కేసీఆర్ అసెంబ్లీ సాక్షిగా హామీ ఇచ్చారని, ఆ హామీ నెరవేరలేదని అన్నారు.

గత ప్రభుత్వంలో అన్యాయం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే అందరినీ ఆదుకుంటామని గతంలో మాకు రేవంత్ రెడ్డి, సీతక్క, భట్టి విక్రమార్క హామీ ఇచ్చారని.. ఇప్పుడు తమను విధుల్లోకి తీసుకుంటారనే నమ్మకంతో ప్రజా వాని కార్యక్రమానికి వచ్చామని హోంగార్డులు చెప్పాహైదరాబాద్: ప్రజావాణి కార్యక్రమం శుక్రవారం ఉదయం ప్రారంభమైంది. ప్రతి మంగళ, శుక్రవారం ప్రభుత్వం ఈ కార్యక్రమం నిర్వహిస్తోంది. ప్రజా సమస్యలపై ధరఖాస్తులు స్వీకరించేందుకు తెలంగాణ సర్కార్ నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి భారీ స్పందన లభిస్తోంది. ప్రజా భవన్‌లో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు.

పింఛన్లు, ఇళ్లు, ఉద్యోగాలు ఇప్పించాలని పెద్ద ఎత్తున వచ్చిన జనాలు తమ సమస్యలపై అధికారులకు ఫిర్యాదులు అందజేస్తున్నారు. హోంగార్డులకు సంబధించి 250 మంది తమ సమస్యను ప్రజా భవన్‌లో అధికారులకు విన్నవించుకునేందుకు వచ్చారు. ఈ సందర్బంగా వారు ఏబీఎన్ ఆంధ్రజ్యోతితో మాట్లాడుతూ.. 250 మంది హోంగార్డులం ఉమ్మడి రాష్ట్రంలో పదేళ్లు విధులు నిర్వహించిన తర్వాత.. తమకు ఆర్డర్ కాపీ లేదని 2011లో తీసేశారని, 2014లో తెలంగాణ రాష్ట్రం వచ్చాక తమకు న్యాయం చేయాలని తిరగ్గా.. తిరగ్గా 2018లో మమ్మల్ని విధుల్లోకి తీసుకుంటామని మాజీ సీఎం కేసీఆర్ అసెంబ్లీ సాక్షిగా హామీ ఇచ్చారని, ఆ హామీ నెరవేరలేదని అన్నారు. గత ప్రభుత్వంలో అన్యాయం జరిగిందన్నారు.

# కుంభకోణాలకు నిలయంగా రైతు భరోసా కేంద్రాలు



మంగళగిరి, సూర్య ప్రతినిధి : రైతు భరోసా కేంద్రాలను వైసీపీ ప్రభుత్వం కుంభకోణాలకు నిలయంగా మార్చిందని జనసేన రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ ఆరోపించారు. మంగళగిరిలోని జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. వైకాపా అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా దాదావు 10 వేల రైతు భరోసా కేంద్రాలను నిర్మించాలని నిర్ణయించిందన్నారు. వీటి నిర్మాణానికి జాతీయ ఉపాధి హామీ పథకం కింద కేంద్రం నుంచి రూ.2,300 కోట్లు నిధులు తీసుకొచ్చిందన్నారు. కానీ గడిచిన ఐదేళ్లలో రైతు భరోసా కేంద్రాల నిర్మాణాలకు కేవలం రూ.156 కోట్లు మాత్రమే ఖర్చు చేశారని నాదెండ్ల తెలిపారు.

చాలా కేంద్రాలను అద్దె భవనాల్లో నిర్వహిస్తున్నారని అన్నారు. వీటికి గత ఏడాది నుంచి అద్దెలు కూడా చెల్లించకుండా భవన యజమానులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని చెప్పారు.

కేవలం దళారులకు లబ్ధి చేకూర్చేందుకు మాత్రమే వీటిని ఏర్పాటు చేశారని విమర్శలు గుప్పించారు. తుపానుల సమయంలో రైతులను ఆదుకోవాల్సిన భరోసా కేంద్రాలు చేతులెత్తేయడంతో ఇబ్బందులు పడుతున్నారని మనోహర్ చెప్పారు. ఈ కేంద్రాలలో రైతులకు ఎక్కువ ధరకు ఎరువులు, విత్తనాలు అమ్ముతున్నారని ఆయన ఆరోపించారు.

## జర్నలిస్టుల ఇళ్ల స్థలాలకు

# భారీ స్పందన




● ఆన్ లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభించినప్పటి నుండి నేటి వరకు 5,756 దరఖాస్తులు ● 4,742 దరఖాస్తుల ప్రాథమిక వెరిఫికేషన్ పూర్తి ● దరఖాస్తులు అసంపూర్తిగా ఉండటంతో సరిదిద్దుకునేందుకు 935 దరఖాస్తుదారులకు మరో అవకాశం ● ఎండింగ్ లో 79 దరఖాస్తులు ● రాష్ట్రంలోని 26 జిల్లాల్లో జిల్లా స్థాయి హౌసింగ్ కమిటీల ఏర్పాటు తదుపరి వెరిఫికేషన్‌కు 26 జిల్లాల కలెక్టర్‌లకు చేరిన దరఖాస్తులు 6 జనవరి, 2024తో ముగియనున్న గడువు ● నిర్ణీత గడువులోగా ఆన్ లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని జర్నలిస్టులకు సూచన ● సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ తుమ్మా విజయ్ కుమార్ రెడ్డి

విజయవాడ, సూర్య ప్రత్యేక ప్రతినిధి : రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టులకు కేటాయించే ఇళ్లస్థలాల కోసం 23 నవంబర్, 2023న ప్రారంభమైన ఆన్ లైన్ పోర్టల్ ద్వారా ఇప్పటి వరకు 5,756 దరఖాస్తులు అందాయని, 6 జనవరి, 2024తో గడువు ముగుస్తున్నందున అర్హులైన జర్నలిస్టులందరూ ఇళ్ల స్థలాల కోసం దరఖాస్తులు చేసుకోవాలని సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ శ్రీ. తుమ్మా విజయ్ కుమార్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన జర్నలిస్టులందరికీ సంతృప్తస్థాయిలో ఇళ్ల స్థలం కేటాయించడానికి రాష్ట్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో వివిధ మీడియా సంస్థల్లో పనిచేస్తూ అక్రిడిటేషన్ కార్డు కలిగిన అర్హులైన జర్నలిస్టులకు హౌసింగ్ స్కీమ్ క్రింద ఇంటి స్థలాలను అందించేందుకు ఇప్పటికే ప్రభుత్వం జీవో నంబర్ 535ను జారీ చేసిందని తెలిపారు. జీవోలో పేర్కొన్న నిబంధనల మేరకు అక్రిడిటేషన్ కార్డు పొందిన జర్నలిస్టుల వివరాలను, జర్నలిస్ట్ గా వారి వృత్తి అనుభవాన్ని సమాచార పౌర సంబంధాల శాఖ అధికారులు పరిశీలించిన అనంతరం ప్రాథమికంగా ధృవీకరించి ఇప్పటివరకు 4,742 మంది అర్హులైన జర్నలిస్టుల జాబితాను తదుపరి వెరిఫికేషన్ కోసం 26 జిల్లాల కలెక్టర్లకు పంపించడం జరిగిందన్నారు. ప్రభుత్వం విడుదల చేసిన జీవో నంబర్ 535 లో పేర్కొన్న నిబంధనలకు అనుగుణంగా ప్రభుత్వ, ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేస్తున్న వారి దరఖాస్తులను, నిర్దేశించిన వయస్సు, సరైన సమాచారం పొందుపరచని, మీడియాలో పనిచేసిన అనుభవ పత్రాలు పొందుపరచకపోవడం, సరైన అర్హతలు లేకపోవడం వంటి అంశాలకు సంబంధించి అసంపూర్తిగా ఉన్న 935 మంది జర్నలిస్టుల దరఖాస్తులను సరిదిద్దుకునేందుకు మరో అవకాశం కల్పించామన్నారు. ఈ విషయమై ఇప్పటికే సంబంధిత జర్నలిస్టులకు సందేశాలు పంపడం జరిగిందన్నారు. వివరాలు సరిచేసుకున్న అనంతరం సదరు జర్నలిస్టుల దరఖాస్తులను వెరిఫై చేసి కలెక్టర్లకు పంపిస్తామని పేర్కొన్నారు. ఇప్పటికి 79 మంది జర్నలిస్టుల దరఖాస్తులు మాత్రమే ధృవీకరణ కోసం పెండింగ్ లో ఉన్నాయని, వాటి వెరిఫికేషన్ ప్రక్రియను కూడా త్వరితగతిన పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. జిల్లా ఇన్ చార్జ్ మంత్రి ఛైర్ పర్సన్ గా, జిల్లా కలెక్టర్, జిల్లా రెవెన్యూ అధికారి, సబ్ కలెక్టర్ లేదా రెవెన్యూ డివిజనల్ అధికారి, డీఐపీఆర్వో, ముగ్గురు జర్నలిస్టులు సభ్యులుగా జిల్లా స్థాయి హౌసింగ్ కమిటీని రాష్ట్రంలోని 26 జిల్లాలకు ఏర్పాటు చేశామని కమిషనర్ విజయ్ కుమార్ రెడ్డి తెలిపారు. సంబంధిత కమిటీలు ఆయా జిల్లాల్లో జర్నలిస్టుల ఇళ్ల స్థలాలు గుర్తించే ప్రక్రియ ఇప్పటికే ప్రారంభించాయని తెలిపారు. రెవెన్యూ శాఖ వెరిఫికేషన్ చేసిన అనంతరం పూర్తిస్థాయిలో ఇళ్ల స్థలాలకు అర్హులైన జర్నలిస్టుల తుది జాబితా రూపొందించడం జరుగుతుందన్నారు. అక్రిడేటెడ్ జర్నలిస్టులకు కేటాయించే ఇళ్ల స్థలాల విషయంలో ప్రభుత్వ విలువ ప్రకారం 60 శాతం ప్రభుత్వం, 40 శాతం జర్నలిస్టులు చెల్లించాల్సి ఉంటుందని గుర్తుచేశారు. అర్హులైన అక్రిడిటేడ్ జర్నలిస్టులందరూ 6 జనవరి, 2024 వరకు అంటే నిర్ణీత గడువులోగా ఆన్ లైన్ లో తమ వివరాలను నమోదు చేసుకోవాలని, తద్వారా ప్రభుత్వం అందించే ఇళ్ల స్థలాలను ప్రతి ఒక్క జర్నలిస్టు పొందాలని సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ తుమ్మా విజయ్ కుమార్ రెడ్డి సూచించారు.



## టీడీపీ అధినేత చంద్రబాబు నివాసంలో చండీయాగం



అమరావతి, సూర్య ప్రధాన ప్రతినిధి : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఉండవల్లి నివాసంలో శుక్రవారం చండీయాగం, సుదర్శన నారసింహ హోమం నిర్వహించారు. మూడు రోజుల పాటు జరిగే శతచండీ పారాయణ ఏకోత్తర వృద్ధి మహాచండీ యాగం, సుదర్శన నారసింహ హోమంలో భాగంగా మొదటి రోజు యజ్ఞ క్రతువులు నిర్వహించారు. ఉదయం 9 గంటల నుంచి ప్రత్యేక పూజలు, హోమాలు జరిపారు. ప్రజలందరికీ మేలు జరగాలని, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ఈ సందర్భంగా చంద్రబాబు, భువనేశ్వరి దంపతులు ప్రార్థించారు. గుంటూరుకు చెందిన వేద పండితులు శ్రీనివాసాచార్యుల వారి పర్యవేక్షణలో 40 మంది రిత్వికులు యాగం నిర్వహించారు. రేవు, ఎల్లుండి కూడా యజ్ఞహోమాది కార్యక్రమాలు జరగనున్నాయి. కృష్ణా, గుంటూరు జిల్లాలకు చెందిన పలువురు పార్టీ నేతలు కుటుంబ సభ్యులతో కలిసి యాగంలో పాల్గొన్నారు.

## జగన్ ఏసుక్రీస్తా? దేవుడితో పోలికా?

### టీడీపీ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి



రాజమండ్రి, సూర్య ప్రధాన ప్రతినిధి : టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ నిర్వహించిన యువగళం విజయదుందుభి మోగించిందని టీడీపీ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి పేర్కొన్నారు. లోకేష్ రాష్ట్రమంతా తిరిగి ప్రజలు సమస్యలు తెలుసుకున్నారన్నారు. జగన్ టీడీపీపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి సిట్టింగ్లను మార్పు చేస్తున్నారన్నారు. రామచంద్రపురంలో పనిచేయని మంత్రి రాజమండ్రి రూరల్లో ఏలా పని చేస్తారని ప్రశ్నించారు. జగన్ తన వైఫల్యాలను మంత్రులు, ఎమ్మెల్యేల పైకి నెటేస్తున్నాడని విమర్శించారు. మంత్రులకు కూడా స్థాన చలనమా? అని గోరంట్ల బుచ్చయ్య చౌదరి పేర్కొన్నారు. ఒకచోట అవినీతిపరుడైన వాడు ఇంకొక చోట పనిచేస్తాడా? అని ప్రశ్నించారు. అంగన్వాడీల సమస్యలు ఎందుకు పరిష్కరించటం లేదన్నారు. ఇంకా గోరంట్ల బుచ్చయ్య చౌదరి మాట్లాడుతూ.. జగన్ ఏసుక్రీస్తా? దుర్మార్గుడైన జగన్ని దేవుడైన ఏసుక్రీస్తుతో పోలికా? జగన్ను ఇంటికి పంపటమే లక్ష్యంగా వచ్చే ఎన్నికల్లో ఓటింగ్ జరగబోతోంది. జగన్ రాష్ట్రాన్ని అప్పుల మయంగా తయారుచేశాడు. ప్రశ్నించేవారిపై అక్రమ కేసులు పెడుతున్నాడు. జగన్ అట్టర్ ఫ్లాప్ ముఖ్యమంత్రి.. చేతకాని దద్దమ్మ. ప్రభుత్వ జీవోలు రహస్యంగా ఉంచుతావా?. సజ్జల రామకృష్ణారెడ్డి పెద్ద గాడిద టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే జైలులో పెడతాం. జగన్ వద్దు బాబోయ్ అని జనం అంటున్నారు. పార్టీ కోసం త్యాగం చేసి గత ఎన్నికల్లో రాజమండ్రి రూరల్ నియోజకవర్గంలో పోటీ చేసి గెలిచాను. సిట్టింగ్లకు స్థాన చలనం లేదని చంద్రబాబు చెప్పారు. రాజమండ్రి రూరల్ నియోజకవర్గంలో టీడీపీని బలోపేతం చేశాను. వచ్చే ఎన్నికల్లో నేను ఎక్కడ నుంచి పోటీ చేసినా గెలుస్తాను. చంద్రబాబు, పవన్ కళ్యాణ్లు అభ్యర్థులను నిర్ణయిస్తారు. టీడీపీలో కష్టపడి పనిచేసిన వారికే సీటు. జగన్ డబ్బులు ఇచ్చి దొంగ సర్వేలు చేయుంచుకొని సాక్షి మీడియాలో ప్రచారం చేసుకుంటున్నాడని పేర్కొన్నారు.

## ముఖ్యమంత్రి జగన్ ఆపన్న హస్తం

# మానవత్వంతో ఆర్థిక సాయం అందించాలి

### ముగ్గురుకి రూ. మూడు లక్షలు ఆర్థిక సహాయం అందించిన కలెక్టర్ సుమిత్ కుమార్



పాడేరు, సూర్య ప్రతినిధి : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మరోసారి ఆపన్నులకు అండగా నిలిచారు. అల్లూరి జిల్లా చింతపల్లిలో నిన్న 21వ తేదీన తన పర్యటనలో భాగంగా ఆయన పలువురు నుంచి వినతులు స్వీకరించారు. వివిధ అనారోగ్య కారణాలతో బాధ పడుతున్న వారికి మందులు, వైద్య, ఇతర అవసరాల కోసం వచ్చిన వినతుల పట్ల సానుకూలంగా స్పందించిన జగన్మోహన్ రెడ్డి బాధితుల పట్ల మానవత్వంతో స్పందించాలని ఉదారంగా ఆదుకోవాలని అక్కడే ఉన్న కలెక్టర్ సుమిత్ కుమార్ ను ఆదేశించారు. దీంతో జిల్లా కలెక్టర్ తన కార్యాలయంలో ముగ్గురు భాదితులకు లక్ష రూపాయలు చొప్పున మూడు లక్షల రూపాయలను నేరుగా లబ్దిదారుల ఖాతాలకు ఆర్థిక సహాయంగా జమ చేసారు. ముఖ్య మంత్రి ఆదేశించిన 24 గంటల్లోనే ఈ ఆర్థిక సహాయం అందజేయటం గొప్ప విషయమని లబ్దిదారులు రాష్ట్ర ముఖ్యమంత్రికి, జిల్లా కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఆర్థిక సహాయం అందుకున్న వారిలో చింతపల్లి మండలం గుమ్మడిగొండ గ్రామానికి చెందిన అడిగర్ల రమ్యశ్రీ గత కొన్ని సంవత్సరాల నుండి తీవ్రమైన కందరాల వ్యాధితో మంచానికే పరిమితమైందని, ఆర్థిక సాయం కోరడంతో ఆమెకు లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. చింతపల్లి మండలం, చింతపల్లి గ్రామానికి చెందిన పంపోతి కొండబాబు గత కొన్నాళ్ళుగా బ్రెయిన్ కేన్సర్ తో భాద పడుతూ మంచానికే పరిమతం అయ్యానని, ఆర్థిక సాయం చేయాలని కోరగా ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఆయనకు లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.

చింతపల్లి మండలం దిబ్బగరువు గ్రామానికి చెందిన మోరి కృష్ణవేణి పెరాలిసిస్ వ్యాధితో భాద పడుతూ మంచానికే పరిమితమైనందున ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఆమెకు లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ సంబంధిత చెక్కును వారి వారి ఖాతాలకు నేరుగా జమ అయ్యేవిధంగా ఉత్తర్వులు జారీ చేసి లబ్దిదారులకు సమాచారం అందించారు.

## విశాఖ సంసిద్ ఇంటర్నేషనల్ స్కూల్లో

# శ్రీనివాస రామానుజన్ జయంతి




విశాఖపట్నం, సూర్య ప్రతినిధి : ప్రముఖ గణితశాస్త్ర వేత్త శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా శుక్రవారం విశాఖపట్నంలోని గాజువాకలో సంసిద్ ఇంటర్నేషనల్ స్కూల్లో ఘనంగా జాతీయ గణిత శాస్త్ర వేడుకలు జరిగాయి దాదావు 350 మంది విద్యార్థిని విద్యార్థులు వివిధ ప్రాజెక్టులను రూపొందించి తల్లితండ్రులకు వివరించారు



బెంగళూరులోని ప్రధాన కార్యాలయం నుంచి ఆన్లైన్లో వివిధ పోటీలు నిర్వహించారు. సంస్థ చైర్మన్ వాస శ్రీనివాస్, డైరెక్టర్ వాస మాధవి, ప్రిన్సిపల్ జి భారతి, వైస్ ప్రిన్సిపల్ ఆర్ఎస్ శెట్టిల నేతృత్వంలో కోఆర్డినేటర్ దివ్య, ఎం శ్రీనివాసరావు ఉపాధ్యాయులు పర్యవేక్షించారు. సీనియర్ జర్నలిస్టు నిమ్మరాజు చలపతిరావు ఈ ప్రదర్శనలో పాల్గొన్న చిన్నారులను అభినందించారు. బీహెచ్ఈఎల్ సంస్థ పోటీల్లో పాల్గొన్న వారికి బహుమతులు అందజేసింది.

## ఏపీలో కూడా...

# పవన్ అట్టర్ ఫ్లాఫ్ కావడం ఖాయం

### ఏపీసీసీ అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు



న్యూఢిల్లీ, సూర్య ప్రధాన ప్రతినిధి : పవన్ కళ్యాణ్కు రాజకీయాలు, సిద్ధాంతాలపై క్లారిటీ లేదని, మొన్నటి దాకా లెఫ్ట్ అన్నారు..ఇప్పుడు రైట్ అంటున్నారని ఏపీసీసీ అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు వ్యాఖ్యానించారు. శుక్రవారం ఆయన ఢిల్లీలో సాక్షి మీడియాతో మాట్లాడుతూ తెలంగాణలో పవన్ కళ్యాణ్ అట్టర్ ఫ్లాప్ అయ్యారని, ఏపీలో కూడా అట్టర్ ఫ్లాప్ కావడం ఖాయమన్నారు. తెలంగాణలో పవన్ కళ్యాణ్, బీజేపీ బీసీ సీఎంను ప్రకటించారు. మరి ఏపీలో కూడా పవన్, చంద్రబాబు బీసీని సీఎంను చేస్తామని ప్రకటిస్తారా ? అని గిడుగు ప్రశ్నించారు. వచ్చే ఏపీ అసెంబ్లీ ఎన్నికలకు సీపీఐ, సీపీఎంతో కలిసి పొత్తు పెట్టుకుంటాం. ఈ అంశంపై త్వరలోనే ఏఐసీసీ పెద్దలతో స్ట్రాటజీ మీటింగ్ ఉంది. సీపీఎం ప్రధాన కార్యదర్శి సీతారామ్ ఏచురిని కలుస్తా. తెలంగాణలో కాంగ్రెస్, సీపీఐ కలిసి పోటీ చేశాయి. ఏపీలో కాంగ్రెస్, సీపీఐ, సీపీఎం కలిసి ఇండియా కూటమిగా పోటీ చేస్తామని రుద్రరాజు పేర్కొన్నారు. దేశంలో బీజేపీ ప్రజాస్వామ్యాన్ని హత్య చేస్తోంది. పార్లమెంట్లో ఎంపీల సస్పెన్షన్ దీనికి నిదర్శనం. దీనికి నిరసనగానే జంతర్ మంతర్లో ధర్నాకు దిగామని గిడుగు రుద్రరాజు అన్నారు.

## అప్పులు తీసుకోవడంలో

# ఆంధ్రప్రదేశ్ టాప్-3

### టీడీపీ అధికార ప్రతినిధి నీలాయపాలెం విజయకుమార్



విజయవాడ, సూర్య ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ ఆర్థిక పరిస్థితి అధ్వాన్నంగా ఉన్నట్లు ఆర్బీఐ నివేదిక చెప్పిందని టీడీపీ అధికార ప్రతినిధి నీలాయపాలెం విజయకుమార్ అన్నారు. అప్పులు తీసుకోవడంలో రాష్ట్రం మన దేశంలోనే టాప్-3లో ఉన్నట్లు ఆయన తెలిపారు. విజయవాడలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో విజయకుమార్ మాట్లాడారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో అన్ని రాష్ట్రాలు కలిసి ఆర్బీఐ ద్వారా చేసిన రుణాలు 88.4 శాతమైతే ఏపీ ఒక్కటే 11.6శాతం అప్పులు చేసిందని ఆయన పేర్కొన్నారు. విద్యారంగంలో టీడీపీ హయాం కంటే వైసీపీ ప్రభుత్వం ఇప్పుడు ఖర్చుపెట్టేది తక్కువ. బడ్జెట్లో విద్యారంగం అభివృద్ధికి ఖర్చు చేసింది 11.7 శాతమే. ఈ కేటాయింపుల్లో ఏపీ 24వ స్థానంలో ఉంది. మరోవైపు ఆరోగ్యశ్రీ కింద ఆస్పత్రులకు నిధులు ఇవ్వడం లేదు. వైద్య రంగంలో మూడేళ్లుగా బడ్జెట్లో 5.6 శాతం మాత్రమే ఖర్చు పెట్టారు. వైద్య రంగంలో ఎక్కువ బడ్జెట్ ఖర్చు చేసే రాష్ట్రాల్లో ఏపీ 18వ స్థానంలో ఉందని విజయకుమార్ తెలిపారు. మౌలిక వసతులకు గతేడాది పెట్టిన ఖర్చు రూ.16వేల కోట్లేనని చెప్పిన ఆయన కేటాయింపుల్లో 15వ స్థానంలో ఉన్నట్లు గుర్తు చేశారు. రాష్ట్ర స్థూల ఉత్పత్తిలో అప్పులు 33.5 శాతం కాగా రాష్ట్ర ఆదాయంలో 13.9శాతం వడ్డీకే సరిపోతోందని ఆయన వివరించారు.

# ఆకాశవాణి కేంద్రంలో అమృతోత్సవ వేడుకలు



విజయవాడ, సూర్య ప్రత్యేక ప్రతినిధి : ఆకాశవాణి విజయవాడ కేంద్రం 75 వసంతాల అమృతోత్సవ వేడుకలు శుక్రవారం కార్యాలయ ప్రాంగణంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ఆకాశవాణి ప్రిన్సిపల్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ వసుధా గుప్తా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తొలుత డాక్టర్ వసుధా గుప్తా ఆకాశవాణి విజయవాడ కేంద్రం అమృతోత్సవ వేడుకలకు చిహ్నంగా ఏర్పాటు చేసిన పైలాన్‌ను ఆవిష్కరించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. 1948వ సంవత్సరం డిసెంబర్ 1న ఏర్పడిన నాటి నుంచి ఆకాశవాణి విజయవాడ కేంద్రంలో వివిధ విభాగాలలో విశేష సేవలు అందించి తమ ప్రతిభాపాటవాలతో జాతీయ స్థాయిలో పురస్కారాలను అందుకొని తద్వారా ఆకాశవాణి కేంద్రానికి విశేష ఖ్యాతిని సముపార్జించిన పలువురు విశ్రాంత ఉద్యోగులను డాక్టర్ వసుధ గుప్తా, ఆకాశ వాణి విజయవాడ కేంద్రం ఇంజనీరింగ్ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ ఎం. సోమేశ్వరావు లు ఘనంగా సన్మానించారు. వీరిలో ప్రముఖ వయోలిన్ విద్వాంసులు అన్నవరవు రామస్వామి, కర్ణాటక గాత్ర సంగీత కళా కారులు మల్లాది సూరిబాబు, అనౌన్సర్లు డాక్టర్ బి జయప్రకాష్, ఎస్బి శ్రీరామ్ మూర్తి, కలగా కృష్ణ మోహన్, కె. విజయ కుమారి, మాడుగుల రామకృష్ణ, పన్నాల సుబ్రహ్మణ్యం భట్టు, ప్రోగ్రామ్ ఎగ్జిక్యూటివ్ లు వులగూర విజయ్ కుమార్, ఎం కృష్ణకుమారి, తదితరులు ఉన్నారు. ఆకాశవాణి విజయవాడ కేంద్రం అమృతోత్సవ వేడుకలను జరువు కోవడంపై ప్రిన్సిపల్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ వసుధా గుప్త హర్షం వ్యక్తంచేశారు. ఈ సందర్భం గా ఆమె మాట్లాడుతూ సామాజిక-ఆర్థిక అభివృద్ధిని ప్రోత్సహించడంతో పాట శక్తిమంతమైన సాంస్కృతిక వారసత్వంపై అవగాహన కల్పించడంలో ఆకాశవాణి విజయవాడ కేంద్రం ముఖ్య పాత్ర పోషించిందని తెలిపారు. కోవిడ్-19 మహమ్మారి సమయంలో ప్రజలకు విశ్వసనీయ సమాచారాన్ని అందించడంలో ఎనలేని కృషి చేసిందని వివరించారు.



ప్రధానమంత్రి మన్ కీ బాత్ దేశంలోని 100 కోట్ల మందికి పైగా శ్రోత లకు చేరువవుతోందని, దీనిని తెలుగులో ఆంధ్రప్రదేశ్ ప్రజలకు తీసుకెళ్లడంలో ఆకాశవాణి విజయవాడ కేంద్రం ముందంజలో ఉందని తెలిపారు. ప్రాంతీయ వార్తలు, శాస్త్రీయ సంగీతం,వ్యవసాయ కార్యక్రమాలు ఆకాశవాణి విజయవాడ కేంద్రానికి ప్రజల్లో ఎనలేని గుర్తింపు తెచ్చాయన్నారు. అమృతోత్సవాలను పురస్కరించుకుని ఆకాశవాణి విజయవాడ సిబ్బందితో పాటు శ్రోతలందరికీ వసుధా గుప్త హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు విశాంత్ర ఉద్యోగులు, కళాకారులు ఆకాశవాణి విజయవాడ కేంద్రంతో తమ అనుభవాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా విశాంత్ర ఉద్యోగులకు జ్ఞాపికలను బహూకరించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏర్పాటు చేసిన యడవల్లి శ్రీదేవి బృందం బుర్రకథ, ఎ. వెంకట్ శిష్యబృందం కూచిపూడి నృత్యం విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఆకాశవాణి విజయవాడ, విశాఖపట్నం కేంద్రాల ఇంజనీరింగ్ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ ఎం.సోమేశ్వరావు, సి. సుబ్బారావు, ఆకాశవాణి విజయవాడ కేంద్రం కార్యక్రమాల విభాగాధిపతి బి. వెంకటేశ్వర్లు, వార్తా విభాగాధిపతి శ్రీ సాయి వెంపాటి, విజయవాడ సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ జాయింట్ డైరెక్టర్ పి రత్నాకర్, ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో జాయింట్ డైరెక్టర్ హలికెరీ, దూరదర్శన్ ప్రాంతీయ వార్తా విభాగాధిపతి డాక్టర్ జి కొండలరావు, ఆకాశవాణి విజయవాడ కేంద్రం అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.


## విజయవాడ నగరపాలక సంస్థ

### టెండరు-కం-బహిరంగ వేలము నోటీసు

ఆర్.సి.యస్5-102034/2021 – E.No.49786 తేది. 22-12-2023.

విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన ఇందిరా గాంధి మునిసిపల్ కార్పొరేషన్ స్టేడియమ్ కాంప్లెక్స్ (IGMS Complex) నందలి ఈ క్రింది షాపులను టెండరు-కం-బహిరంగ వేలము ద్వారా లీజుకి కేటాయించుటకు టెండర్లు ఆహ్వానించబడుచున్నవి.

| వ. సెం. | షాపు వివరములు | షాపు సెంబరులు | విస్తీర్ణము చ.అ.లలో (ఒక్కంటికి) | ఆఫీసువారు నిర్ణయించిన నాన్-రిఫండబుల్ డిపాజిట్ రూ. | టెండరు దాఖలు చేయు సమయములో చెల్లించవలసిన ధరావత్తు మొత్తము (ఒక్కంటికి) రూ. | నెలసరి అద్దె రూ. | షెడ్యూల్ ఖరీదు + GST ఒక్కంటికి రూ. | లీజు కాల పరిమితి |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | | 3 | 4 | 5 | 6 | 7 | 8 |
| 1 | జనరల్ కేటగిరి వారికి | 35<br>37<br>38<br>42<br>46 | 288 (24' x 12') | 5,58,324/- | 1,39,581/- | 15,509/- | 3,000/- + 540 (GST) = 3,540/- | 3 సం.లు |

టెండరు షెడ్యూల్ జారీ చేయు కాలావధి: ది23 -12-2023 నుండి 5 -01-2024 వరకు (ఉ.11.00 గం.ల నుండి సా. 4.00 గం.ల వరకు)

టెండరు దాఖలు చేయు సమయము: ది. 6-01-2024 ఉ. 11.00 గం.ల నుండి మ.02.00 గం.ల వరకు

బహిరంగ వేలము నిర్వహించు సమయము: ది. 6 -01-2024 సా.4.00 గం.లకు

టెండరు షెడ్యూల్ పొందుటకు, దాఖలు చేయు మరియు బహిరంగ వేలము నిర్వహించు ప్రదేశము } ఎస్టేట్ సెక్షన్ ,సత్యనారాయణపురంలోని సర్కిల్ II-కార్యాలయము ఆవరణ

యితర వివరముల కొరకు సత్యనారాయణపురంలోని సర్కిల్ II-కార్యాలయము ఆవరణలో గల ఎస్టేట్ సెక్షన్ నందు ఆఫీసు పనిచేయు వేళలలో పొందవచ్చును .

గమనిక: టెండరు తేది, సమయము, ప్రదేశము మార్చుటకు, టెండరు ఆమోదించుటకు, తిరస్కరించుటకు కమీషనరు గారికి అధికారము కలదు.

సం/- కమీషనర్

# 2023 రివైండ్ టాలీవుడ్ హిట్స్

మరో 9రోజుల్లో 2023వ సంవత్సరం పూర్తవుతుంది. 2024లోకి అడుగుపెడతాము. అందరూ 2024ని వెల్కమ్ చేయడానికి ఎంతో ఆత్రుతగా ఎదురు చూస్తున్నారు. సినీ ప్రియులు కూడా కొత్త ఏడాదిలో తమ అభిమాన నటీనటుల చిత్రాల కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అయితే ఈ ఏడాదిలో బాక్సాఫీస్ వద్ద తెలుగు చిత్రాల సందడి మూములుగా లేదు. దాదావు ప్రతీ నెలలో సినిమాలు రిలీజ్ అవుతూనే ఉన్నాయి. వాటిలో కొన్ని సర్ప్రైజింగ్ హిట్లు అవ్వగా.. మరికొన్ని నిరాశపరిచాయి. ఈ ఏడాది బాక్సాఫీస్ వద్ద వసూళ్లు సాధించిన సినిమాలతో హిట్ కొట్టిన చిత్రాలివే.




జనవరిలో బాలయ్య, చిరు హవా 2023 జనవరిలో టాలీవుడ్ సీనియర్ హీరోలు మెగాస్టార్ చిరంజీవి, నందమూరి బాలకృష్ణ సంక్రాంతి రేసులో పోటీ పడ్డారు. వాల్తేరు వీరయ్యతో చిరు ప్రేక్షకుల ముం దుకు రాగా.. వీరసింహా రెడ్డితో బాలయ్య వచ్చారు. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మించిన ఈ సినిమాలు మంచి వసూళ్లే సాధించాయి.

రెండో నెలలో మాస్టారూ... ఆ తరువాత నెలలో తమిళ హీరో ధనుష్ నటించిన తెలుగు సినిమా సార్ భారీ వసూళ్లను సాధించింది. ఈ సినిమా నిర్మాతలు సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్యల పాటు డైరెక్టర్ వెంకీ అట్లూరి కూడా తెలుగువారే. అయితే ఫిబ్రవరిలో రిలీజైన మిగతా సినిమాలన్నీ ఫ్లాపే

మార్చి అంతా బలగందే మార్చి నెలలో దిల్రాజు నిర్మాతగా కమెడియన్ వేణు దర్శకత్వంలో తెరకెక్కిన బలగం బాక్సాఫీస్ వద్ద దుమ్ముదులిపేసింది. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలపై తెరకెక్కిన ఈ సినిమాకు దిల్ రాజు పెట్టిన బడ్జెట్కు మూడు నాలుగింతలు కలెక్షన్స్ వచ్చాయనే చెప్పాలి. పల్లెటూరులోని జనాలందరూ బళ్లు కట్టుకుని వచ్చి మరీ సినిమాను చూశారు. అనేక అవార్డులను కూడా ఈ సినిమా గెలుచుకుంది. మరోవైపు, అదే నెలలో రిలీజైన నేచురల్ స్టార్ నాని నటించిన దసరా సినిమా కూడా మంచి వసూళ్లు రాబట్టింది. నాని యాక్షన్కు సినీ ప్రియులు ఫిదా అయిపోయారు.

ఏప్రిల్లో మెగా అల్లుడి కమ్ బ్యాక్– మేలో అన్నీ ఫ్లా పులే రోడ్ యాక్సి డెంట్ తర్వాత సాయిధ రమ్ తేజ్ విరూపాక్ష చిత్రంతో గ్రేట్ కమ్ బ్యాక్ ఇచ్చారు.



ఏప్రిల్లో విడుద లైన ఈ మూ వీ.. ఏకంగా వంద కోట్ల గ్రాస్ వసూ ళ్లను సాధించి తేజ్ కెరీర్లో బిగ్గెస్ట్ హిట్గా నిలిచింది. ఈ నెలలో రిలీజైన మరే సినిమా ప్రేక్షకులను మెప్పించలేదు. మే నెలలలో విడుదలైన సినిమాలన్నీ ఫ్లాప్ టాకే అందుకున్నాయి జూ న్లో శ్రీవి ష్ణు




టాలీవుడ్ యంగ్ హీరో శ్రీవిష్ణు నటించిన సామజవరగమన చిన్న మూవీగా విడుదలై భారీ విజయం సాధించింది. విడుదలకు ముందు కేవలం రూ. 3కోట్ల రూపాయిల ప్రీ రిలీజ్ బిజినెస్ మాత్రమే జరిగింది. తరువాత సినిమాపై పాజిటివ్ టాక్ రావడంతో దాని బిజినెస్ లెక్కలు మారిపోయాయి. కేవలం రూ. 7కోట్ల బడ్జెట్తో తెరకెక్కిన ఈ సినిమా సుమారు రూ. 50 కోట్లకు పైగానే రాబట్టింది. 2023లో ఇదో సర్ప్రైజింగ్ హిట్ మూవీ.

జులైలో బేబీదే రాజ్యం! ఈ నెలలో విడుదలైన బేబీ సినిమా సూపర్ సక్సెస్ అయింది. బాక్సాఫీస్ వద్ద ఈ కల్ట్ క్లాసిక్ మూవీ వసూళ్ల వర్షం కురిపించింది. సాయి రాజేశ్ దర్శకత్వం వహించిన ఈ సినిమాతో ఆనంద్ దేవరకొండ, వైష్ణవీ చైతన్య మంచి ఫేమ్ సంపాదించారు.

ఆగస్ట్లో సినిమాలన్నీ నిరాశపరిచాయి. సెప్టెంబర్లో శెట్టి హవా ఈ నెలలో నవీన్ పోలిశెట్టి, టాలీవుడ్ సీనియర్ హీరోయిన్ అనుష్క నటించిన మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి మంచి టాక్ అందుకుంది. ఈ ఫీల్ గుడ్ రొమాంటిక్ డ్రామా వసూళ్లు కూడా బాగానే సాధించింది. అక్టోబర్లో బాలయ్య కేసరి అక్టోబర్లో మ్యాడ్ చిన్న మూవీగా రిలీజై భారీ వసూళ్లు సాధించిది. బాలయ్య భగవంత్ కేసరి కూడా దసరా కానుకగా విడుదలై మంచి వసూళ్లు రాబట్టి కుటుంబ ప్రేక్షకులను ఆకట్టుకుంది. విజయ్ లియో సినిమా కూడా వసూళ్లు రాబట్టింది.

నవంబర్లో కీడాకోలా, మంగళవారం చిత్రాలు యూత్ను ఆకట్టుకున్నాయి. చివరి నెలలో ఫుల్ మూవీస్ 2023 చివరినెలలో డిసెంబర్లో రణబీర్ కపూర్ యానిమల్ తో బ్లాక్ బస్టర్ హిట్ సాధించారు. ప్రపంచ వ్యా ప్తంగా ఈ సినిమా ఇం కా వసూళ్లు సాధిస్తూనే ఉంది. నాని హాయ్ నాన్న మూవీ కమ ర్షియల్ హిట్ అయింది. తాజాగా రిలీజైన ప్రభాస్ సలా ర్ సూపర్ హిట్ టాక్తో దూసుకు పోతోంది. మం చి వసూళ్లు సాధిస్తోంది.









# సినిమా గెలుస్తుంది



పాజిటివ్ మైండ్సెట్తో వుండే అంతే పాజిటివ్గా వుంటుందని భావించే వ్యక్తుల్లో హీరో సాయిధరమ్ తేజ్ ఒకరు. ఎల్లప్పుడూ సినిమా గెలవాలని, అందులో తెలుగు సినిమా ఎప్పుడూ ముందుడాలని కోరుకునే వ్యక్తి సుప్రీమ్ హీరో సాయిధరమ్ తేజ. తాజాగా ఆయన సోషల్మీడియా వేదికగా ఆయన చేసిన ఓ పోస్ట్ వైరల్గా మారటమే కాదు. సినీ ప్రియులను ఆ పోస్ట్ ఎంతగానో ఆకట్టుకుంటుంది. తెలుగు సినిమా తన సక్సెస్ఫుల్ ప్రయాణంలో నేడు ఉన్నత స్థితికి చేరుకుంది. మన తెలుగు సినిమా సలార్ ఈ రోజు షారుఖ్ఖాన్ డంకీ, హాలీవుడ్ ఫిలిం అక్వామెన్తో సరిసమానమైన క్రేజ్తో రిలీజ్ అవ్వడం ఎంతో సంతోషంగా, గర్వంగా వుంది. మూడు అగ్ర సినీ పరిశ్రమలు ఒకే సమయాన ప్రేక్షకులకు అద్భుతమైన సినిమాటిక్ అనుభూతికి ఇవ్వడానికి సిద్ధం కావడం గొప్ప విషయం. అన్నింటి కంటే ఈ రోజు సినిమా చాలా అగ్రస్థాయిలో వున్న ఫీల్ కలుగుతుంది. ఈ అనుభూతి కలగడానికి కారణమైన ప్రతి ఒక్కరికి నా ధన్యవాదాలు. డంకీ చిత్రంతో వరుసగా మూడు సక్సెస్లతో హ్యాట్రిక్ సక్సెస్ సాధించిన షారుఖ్ సార్.. యువర్ కమ్ బ్యాక్ ఈజ్ సో గ్రేట్. సలార్తో వెండితెరపై ఫైర్ క్రియేట్ చేయడానికి సిద్ధమైన ప్రభాస్ అన్నకు, అక్వామెన్ సినిమాకు నా బెస్ట్ ఆఫ్ లక్. అంటూ సాయిధరమ్ తేజ్ పోస్ట్ చేశాడు.

# హృతిక్–దీపిక రొమాంటిక్ సాంగ్ రిలీజ్



బాలీవుడ్ స్టార్ హీరో హృాఎతిక్ రోషన్, హీరోయిన్ దీపికా పదుకొణె ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం ఫైటర్. వార్, పఠాన్ సినిమాల ఫేమ్ సిద్ధార్థ్ ఆనంద్ దర్శకత్వం వహిస్తున్న చిత్రం రిపబ్లిక్ డే కానుకగా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇంకా రిలీజ్కు నెలరోజులే ఉండడంతో మేకర్స్ ప్రమోషన్లు మొదలుపెట్టేశారు. ఇప్పటికే ఈ సినిమా నుంచి రిలీజైన టీజర్తో పాటు ఫస్ట్ సింగిల్కు సూపర్ రెస్పాన్స్ వచ్చింది. తాజాగా ఈ సినిమా నుంచి రొమాంటిక్ సెకండ్ సింగిల్ ఇష్క్ జైసా కుచ్ పాటను విడుదల చేశారు. ప్రస్తుతం ఈ పాట సోషల్మీడియాలో వైరల్గా మారింది. సాంగ్లో హృతిక్ రోషన్, దీపికా పదుకొణె ఫుల్ రొమాటింక్ మోడ్లో ఉండగా.. వారిద్దరి కెమిస్ట్రీకి ఫ్యాన్స్ ఫిదా అయ్యారు. సాంగ్లో హృతిక్ రోషన్ డ్యాన్స్ స్టెప్పులు అదిరిపోయాయని నెటిజన్లు అంటు న్నారు. హృతిక్ ఫిజిక్కు ఫిదా అయ్యామని చెబుతున్నారు. ఈ సాంగ్ హృతిక్ పాటల్లో వన్ ది బెస్ట్ అవ్వనుందని అంటు న్నారు. దీపిక కూడా అదరగొట్టేసిందని కామెంట్లు చేస్తున్నారు. సాధార ణంగా హృతిక్ రోషన్ అంటేనే అమ్మాయిలు పడి చస్తారు. దీపికా పదుకొణెకు పాన్ ఇండియా రేంజ్లో ఏ స్థాయిలో అభిమానులు ఉంటారో మనకు తెలిసిందే. ఆమె అందాన్ని ఓ స్థాయిలో ఆరాధి స్తారు. అలాంటి ఇద్దరు కలిసి ఇలాంటి ఒక రొమాంటిక్ సాంగ్ చేయడంతో ఒక్కసారిగా ఈ సినిమాపై అందరి దృష్టి పడిందని బీటౌన్లో టాక్.

# శివశక్తి దత్త చేతుల మీదుగా ప్రేమకు జై టీజర్




ఈశ్వర పరమేశ్వర క్రియేషన్స్ బ్యానర్పై అనసూర్య నిర్మించిన చిత్రం 'ప్రేమకు జై'. గ్రామీణ నేపథ్యంలో జరిగిన ఒక యదార్థ సంఘటన ఆధారంగా నూతన నటీనటులతో శ్రీనివాస్ మల్లం దర్శకత్వంలో ఈ చిత్రం రూపొందింది. యంగ్ టాలెంటెడ్ అనిల్ బురగాని, ఆర్. జ్వలిత హీరోహీరోయిన్లుగా ప్రతినాయకునిగా దుబ్బాక భాస్కర్ నటించారు. పోస్ట్ ప్రొడక్షన్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం నూతన సంవత్సరంలో విడుదల కానుంది. తాజాగా ప్రఖ్యాత లిరిక్స్ రైటర్ శివశక్తి దత్త చేతుల మీదుగా పోస్టర్, టీజర్ రిలీజ్ చేయడం జరిగింది. ఆనంతరం శివశక్తిదత్తగారు మాట్లాడుతూ...."యంగ్ టాలెంట్ బాగా చేశారు. నూతన నటీనటులు చాలా అద్భుతంగా నటించారు. డైరెక్షన్ చాలా బాగుంది. ఈ టీజర్ చాలా బాగుంది. చిత్ర యూనిట్ శుభాకాంక్షలు" అన్నారు. ఈ చిత్రంలో అవకాశం ఇచ్చిన దర్శకనిర్మాతలకు హీరోహీరోయిన్లు కృతజ్ఞతలు తెలిపారు.

# రాణీముఖర్జీకి సవాల్ విసిరిన పాత్ర

బాలీవుడ్ నటి రాణీముఖర్జీ కెరీర్ జర్నీ గురించి చెప్పాల్సిన పనిలేదు. సెకెండ్ ఇన్నింగ్స్ లోనూ సీనియర్ నటి దూసుకుపోతుంది. వైవిధ్యమైన పాత్రలతో ప్రేక్షకుల్ని అలరిస్తుంది. ఎక్కువగా లేడీ ఓరియేంటెడ్ కథల్లోనూ కనిపిస్తుంది. అప్పుడప్పుడు ఆమె అనుభవం..తాజా పరిస్థితుల్ని ఉద్దేశించి హీరోయిన్లకు కొన్ని విలువైన సలహాలు ఇస్తోంది. ఈ నేపథ్యంలో తాజాగా ఆమె కెరీర్ భారీ విజయం సాధించిన 'బ్లాక్' చిత్రం గురించి గుర్తు చేసుకుంది. ఈ సినిమా అమ్మడి కెరీర్ లో ఓ మైలు రాయిగా నిలిచిపోయింది. అందులో నటనకు గాను విమర్శకుల ప్రశంసలు దక్కించుకుంది. సంజయ్ లీలా భన్సాలీ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమాలో ఆ నాటి సంగతులు ఇలా గుర్తు చేసుకుంది. 'బ్లాక్ లో అమితాబ్ సర్ తో తెరను పంచుకోవడం నా అదృష్టం. ఆ సినిమా నన్ను ఓ మంచి నటిగానే కాదు ఒక ధృాఎడమైన వ్యక్తిగా మలిచింది. షూటింగ్ సమయంలో ఎన్నో సవాళ్లు ఎదుర్కొన్నాను. వినికిడి లోపం..మాట్లాడటం రాని అమ్మాయి పాత్రలో నటించిడానికి నాలో ప్రేరణ కల్పించింది ప్రఖ్యాత రచయిత్ర హెలెన్ కెల్లర్. ఆపాత్ర నన్ను నాకే కొత్తగా పరిచయం చేసింది. మాటలు రాని వారు అదే పనిగా సంజ్ఞలు ద్వారా మనసులో ఉన్నది తరులతో తెలియజేయడం ఎంత కష్టమో అప్పుడు తెలిసింది. మహిళలను శక్తువంతులుగా..ధైర్యవంతులుగా చూడటం అంటే నాకు ఎంతో ఇష్టం. అందుకే నేను కొన్ని అలాంటి సినిమాలు కూడా చేసాను. వాళ్లలో ఆలోచనల్ని ప్రేరేపించేలా స్ఫూర్తి రగిలించేలా చేయడం ముఖ్యం. సినిమా మాధ్యమంతో నా ఫరిదిలో కొంత వరకైనా అలా చేయగలగాలి.

# సోషల్ మీడియాకి దూరంగా



సోషల్ మీడియాని సరిగ్గా బ్యాలెన్స్ చేయగల్గితే దానంత గొప్ప మాధ్యమం మరొకటి లేదు. రూపాయి ఖర్చు లేకుండా ప్రమోట్ చేసుకునే వెసులు బాటు కేవలం సోషల్ మీడియాలోనే దొరుకుతుంది. కానీ బ్యాలెన్స్ తప్పితేనే రకరకాల సమస్యలు ఉత్పన్నం అవుతాయి. ట్రోలింగ్ బారిన పడాల్సి ఉంటుంది. విమర్శలు ఎదుర్కోవాల్సి ఉంటుంది. ఇలా రకరకాల సమస్యలు ఫేస్ చేయాల్సి ఉంటుంది. వాటి నుంచి తప్పించుకోవాలంటే సోషల్ మీడియా కి దూరంగా ఉండటం ఒక్కటే చేయాలి. తాజాగా కొంత మంది సెలబ్రిటీలు అలాగే సోషల్ మీడియాకి దూరమయ్యారు. బాలీవుడ్ మిస్టర్ పర్ఫెక్ట్ నిస్ట్ అమీర్ ఖాన్ కొన్నాళ్ల పాటు సోషల్ మీడియాలో బాగా యాక్టివ్ గా ఉండేవారు. కానీ 'లాల్ సింగ్ చడ్డా' తర్వాత సోషల్ మీడియా దూరమయ్యారు. కేవలం సినిమా అప్ డేట్స్ ఏవైనా ఉంటే ఇవ్వడం తప్ప మిగతా ఏ విషయాలో ఆయన షేర్ చేయడం లేదు. అలాంటి ముఖ్యమైన విషయాలు ఉంటేనే సోషల్ మీడియాకి వస్తా తప్ప లేదంటే ఇక రాను అని తెగేసి చెప్పేసారు. ఈ విషయంలో అభిమానులు తనని తప్పుగా భావించొద్దని కోరారు. అలాగే దర్శక–నిర్మాత కరణ్ జోహార్ కూడా ఈ మధ్యనే సోషల్ మీడియాకి దూరమయ్యారు. వివిధ సందర్భాల్లో ట్రోలింగ్ బారిన పడటంతో..వాటికి సమాధానాలు చెప్పలేక ఎందుకొచ్చిన తలనొప్పి వ్యవహారమని ఆయన పూర్తిగా దూరమయ్యారు. అవసరమైతే తప్ప ఇటు వైపు చూడబోనని అన్నారు. ఇక బాలీవుడ్ హీరోయిన్లలో సోనాక్షి సిన్హా చాలా కాలం క్రితమే సోషల్ మీడియాకి గుడ్ బై చెప్పేసింది. బెదిరింపులు అమ్మడిపై నెట్టింట నెగిటివిటీ పెరిగిపోవడంతో కొత్త రకమైన సమస్యలు ఉత్పన్న అవుతున్నాయని ..ఇది తనకి ఏమాత్రం నచ్చలేదని నెట్టింట ప్రచారానికి దూరమైంది. అందుకే సోనాక్షి ఫోటోలు కూడా ఇన్ స్టాలో ఎక్కడా కనిపించలేదు. ఈ మధ్యనే పాటల రచయిత రామజోగయ్య శాస్త్రి కూడా సోషల్ మీడియా దూరమైన సంగతి తెలిసిందే. 'గుంటూరు కారం'లోనే ఓమై బేబి సాంగ్ ట్రోలింగ్ గురవ్వడంతో నెటి జనులతో అభ్యంతరం తలెత్తడంతో సోషల్ మీడియాకి గుడబై చెప్పేసారు. అలాగే యువ దర్శకుడు వెంకేష్ మహా కూడా నెటి జనులు దాడిని తట్టుకోలేక సోషల్ మీడియాకి దూరమయ్యాడు. దర్శకుడు ప్రశాంత్ నీల్ పనితనంపై ఆయన చేసిన కొన్ని కామెంట్లు నెటి జనులకు ఆగ్రహాన్ని తెప్పించాయి.





# స్టన్నింగ్ లుక్స్లో చిట్టి

ఆరడుగుల బుల్లెట్టు మన చిట్టి ఫరియా. ఎత్తుకు తగ్గ సొగసు, మేని విరువులు తనలో దాచుకుని యూత్ గుండెలు కొల్లగొట్టింది. నటిగా తొలి చిత్రంతోనే తన ప్రతిభను నిరూపించుకుంది. ఏజెంట్ ఆత్రేయలో ఫరియా నటనకు యువతరం మంత్ర ముగ్ధులై పోయారు. తాజాగా సోషల్ మీడియాలో ఫరియా కొత్త లుక్ రిలీజ్ కాగా, అది ఇంటర్నెట్ ని షేక్ చేస్తోంది. నటించిన తొలి చిత్రంతోనే తనదైన అందం ప్రతిభతో మెప్పించిన ఫరియా అబ్దుల్లా.. 'జాతి రత్నాలు'లో చిట్టి పాత్రతో హృదయాలను గెలుచుకుంది. ఆరడగుల ఈ అందం పొడుగుకాళ్ల సుందరిగానూ కుర్రాళ్ల మనసులు దోచింది. తాజాగా జాతి రత్నాలు ఫేమ్ ఫరియా అబ్దుల్లా తనకు డ్యాన్స్ పై ఉన్న ప్రేమ గురించి చెప్పింది. చిట్టి ఫరియా అందచందాలకు ఫిదా అయిపోయింది యువలోకం. ఇటీవల సోషల్ మీడియాల్లో ఫరియా ఫోటోషూట్లు అంతర్జాలాన్ని షేక్ చేస్తున్నాయి. వీటిలో ఫరియా డ్యాన్సింగ్ ప్రాక్టీస్ కి సంబంధించిన వీడియోలు ఉన్నాయి. ఫరియాకు డ్యాన్స్ పై ఉన్న ప్రేమ మమకారం అంతా ఇంతా కాదు. డ్యాన్సుల కోసం అదనంగా శ్రమిస్తుంది. అందుకు సంబంధించిన వీడియోలు ఇంతకుముందు వైరల్ అయ్యాయి. సంగీతంపైనా ఫరియా ఎంతో ఆసక్తిగా ఉంటుంది. ఫరియా ఫన్ టీజింగ్ వీడియోలు కూడా ఇప్పటికే యువతరంలోకి దూసుకెళ్లాయి. ఫరియా తెలివైన ఎంపికలతో కెరీర్ ని సాగించాలని ప్లాన్ చేస్తోంది. ప్రస్తుతం తన డ్యాన్సింగ్ యాక్టింగ్ స్కిల్స్ కి మరింత పదును పెడుతూ వరుసగా కథలు వింటోందని సమాచారం. ఫరియా అబ్దుల్లా చివరిసారిగా 'ది జెంగాబురు కర్స్' అనే వెబ్ సిరీస్లో కనిపించింది. తప్పిపోయిన తన తండ్రి కోసం అన్వేషణలో లండన్కు చెందిన విశ్లేషకురాలు ప్రియా దాస్ ప్రయత్నాలేమిటన్నది ఈ సిరీస్ లో చూపించారు. ప్రియాదాస్ పాత్రను ఫరియా పోషించింది. ఈ సిరీస్ లో అద్భుత నటనా నైపుణ్యాన్ని ప్రదర్శించింది. నటుడు తిరువీర్ సరసన పేరులేని ప్రాజెక్ట్లో ఫారియా నటించబోతున్నట్లు కథనాలొచ్చాయి. ఈ చిత్రంతో గోపి జి దర్శకుడిగా పరిచయం కానున్నారు. ఏషియన్ సినిమాస్ నిర్మిస్తోంది. ఈ సంవత్సరం దసరా రోజు ప్రకటన వెలువడింది. ఫరియా అబ్దుల్లా 2021లో తెలుగు హిట్ జాతి రత్నాలు చిత్రంతో సినీ పరిశ్రమలోకి ప్రవేశించింది. అనుదీప్ కెవి దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో నవీన్ పోలిశెట్టి, ప్రియదర్శి, రాహుల్ రామకృష్ణతో కలిసి నటించారు. స్వప్న ఫిల్మ్స్ బ్యానర్పై నాగ్ అశ్విన్ ఈ చిత్రాన్ని నిర్మించారు. జాతిరత్నాలు 6 కోట్ల రూపాయల బడ్జెట్తో తెరకెక్కి బాక్సాఫీస్ వద్ద 70 కోట్ల రూపాయలను వసూలు చేసింది. మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్ చిత్రంలో అతిథి పాత్రలో మెరిసిన ఫరియా తదుపరి మంచు విష్ణు సినిమాలోనూ నటిస్తోందని కథనాలొచ్చాయి.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185, SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.